యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★ RNI APTEL /2006/17980 Postal Regd.No. vsp-142/2012-2014

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY, REGD. NEWS PAPER

POST BO-X NO. : 2, OLD DAIRY FARM POST. ADRASHA NAGAR, VISAKHAPATNAM -530 040, ANDHRA PRADESH, INDIA. 9346960601, 9490266640. christavanaadu1@yahoo.co.in, christavanaadu@gmail.com & y_kanakaraju1@yahoo.co.in

Published from VISAKHAPATNAM  సంపుటి : 7  సంచిక : 20  ఎడిటర్ : వై.కనకరాజు  2013 జూలై 16-31  పేజీలు : 8  ₹ : 5

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.
★ వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును
★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు



భార్యాభర్తల మధ్య మూడో వ్యక్తి అది బంధువైనా కుమారుడైనా ఉన్నప్పుడు, వారు విమర్శించినప్పుడు భార్య భర్తను, భర్త భార్యను సమర్ధించుకోవాలేగాని వారికి వంతపాడుతూ వారిని సమర్థించరాదు.

**- గరికపాటి నరసింహా రావు,** సహస్రావధాని, హైద్రాబాద్



సత్ క్రైస్తవునికి పేదరికముండదు. ఏమున్నా, లేకున్నా ప్రపంచంలో పరమానందంగా బ్రతికేవారు క్రైస్తవులే!

**- అపో. రంజిత్ ఓఫీర్**
హైద్రాబాద్

భూమ్మీద మనిషి డబ్బుతో కొనలేనిది ప్రాణమొక్కటే! దాని కోసం మనిషి ఎంతైనా ఖర్చుపెడతాడు.

**- ఠాగూర్ చిత్రంలో ఓ డాక్టరు**




....దేవుని వాక్యం మనమెలా రక్షింపబడతామో చెబుతుంది చదవండి....

★ **విధి నిర్ణయము కాకమునుపే యెహోవా కోపాగ్ని మీ మీదికి రాకమునుపే కూడిరండి. దేశములో సాత్వికులై ఆయన న్యాయవిధులననుసరించు సమస్త దీనులారా, యెహోవాను వెదకుడి; మీరు వెదకి వినయము గలవారై నీతిని అనుసరించిన యెడల ఒకవేళ ఆయన ఉగ్రత దినమున మీరు దాచబడుదురు.**

ఇంత వరకు గత 'క్రైస్తవనాడు' పేపర్‌లో చదివారు. తరువాయి భాగం ఇక చదవండి....

మనలో మార్పుకనబడకపోతే, దేవకృపకు పాత్రులుగా మారకపోతే జరిగేనష్టాన్ని అంచనా వేయగలమేగాని అడ్డుకోలేము. ఎందుకంటే భూకంపం వచ్చి లయం చేసిన తర్వాత దాని తీవ్రత రిక్టర్ స్కేలుపై ఎంతుందో చెప్పగలం. ఎంతమంది క్షత గాత్రులయ్యారోనని లెక్కలు కడుతున్నాం.

*2లో...*

## ఆంగ్లంతోనే అభివృద్ధి కాదు : భగవత్

ఆంగ్లంతోనే అభివృద్ధి అనుకోవడం కేవలం భ్రమేనని ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ చెప్పారు. 'అభివృద్ధి అంటే ఆంగ్లం మాత్రమే అనుకోవడం కేవలం భ్రాంతే.. ఇది నిజం కాదు' అని భగవత్ తెలియజేసారు. 'దేశం కోసం అనే భావనను, చిత్తశుద్ధిని పెంచేదే నిజమైన విద్య' అని స్పష్టం చేశారు.

NORTH EAST WEST SOUTH

## పల్లె సమస్యలను మీడియా విస్మరిస్తోంది : హజారే



ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా భాసిల్లాల్సిన మీడియా పురుగులు పట్టి పోతోందని సామాజిక ఉద్యమవేత్త అన్నా హజారే అవేదన వ్యక్తం చేశారు. హిందీ పాత్రికేయానికి సేవలందించిన వారిని సత్కరించే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పల్లెలు, అభివృద్ధికి సంబంధించిన సమస్యలను మీడియా అంతగా పట్టించుకోవడం లేదన్నారు.

## ఆహారమే ప్రధానం



మాత్రలు వేసుకోవడం కంటే మనం తీసుకునే పలు రకాల ఆహార పదార్థాల ద్వారా విటమిన్లు పొందడం ఆరోగ్యానికి అన్ని రకాలుగా మంచిది. ప్రకృతి సిద్ధంగా లభించే విటమిన్లలోని రసాయనాల మిశ్రమంతోనే మాత్రలను రూపొందిస్తారు. అయితే సహజంగా అందే విటమిన్లు పనిచేసినంత సమర్థంగా మాత్రల్లోని కృత్రిమ విటమిన్లు పనిచేయకపోవచ్చు. అయితే ఫోలేట్‌ను మాత్రం మినహాయించవచ్చు. మహిళల్లో గర్భాశయ నాళాలు పూడుకుపోకుండా చూసుకునే ఫోలిక్ మాత్రలు ఆహారం ద్వారా అందే ఫోలేట్లకన్నా బాగా పనిచేస్తాయి. అయితే ఆహార పదార్థాల్లో లభించే ఇతర పోషకాలనే శరీరం సులభంగా వినియోగించుకుంటుంది. ఆహారం ద్వారా అందే ఫైటోకెమికల్స్ (మొక్కల సంబంధిత రసాయనాలు)తో కేన్సర్, గుండె జబ్బులు వంటివి రావని ఓ అధ్యయనంలో వెల్లడైంది. విటమిన్ మాత్రలు ఎంత మాత్రం పౌష్టికాహారానికి ప్రత్యామ్నాయం కాదని నిపుణులు తేల్చారు.

## పెళ్లొద్దంటున్న అమెరికన్లు!



అగ్రరాజ్యం అమెరికాలో వివాహాల రేటు ఆందోళనకర స్థాయిలో పడిపోయింది! శతాబ్ద కాలంలోనే అత్యంత తక్కువగా అది 31గా నమోదైంది. గ్రీన్‌స్టేట్ విశ్వవిద్యాలయంలోని జాతీయ కుటుంబ, వివాహ పరిశోధన కేంద్రం (ఎన్‌సి ఎఫ్ఎంఆర్) ఈ వివరాలను వెల్లడించింది. 1920లో 92.3గా ఉన్న వివాహాలరేటు... 1970 నుంచి క్రమంగా తగ్గుతూ వస్తోందని, ప్రస్తుతం అది కేవలం 31.1గా మాత్రమే ఉందని ఆ కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది. అందునా అమ్మాయిలు సగటున 27 ఏళ్ల వయసులో తొలి సారిగా పెళ్లి చేసుకుంటున్నట్లు పేర్కొంది. ఇందుకు కారణాలనూ వివరించింది. 'అమెరికాలోని ఎక్కువమంది యువత పెళ్లి తప్పనిసరి అని భావించడంలేదు. సహజీవనానికి, ఒంటరిగానే జీవితాన్ని వెళ్లదీయడానికి ఇష్టపడుతున్నారని' ఎన్‌సీఎఫ్ఎంఆర్ సహ-సంచాలకుడు డా.సుసాన్ బ్రౌన్ తెలిపారు. మిగతా వారితో పోల్చితే, ఆఫ్రికన్-అమెరికన్‌లలో వివాహ రేటు ఘోరంగా పడిపోయినట్లు గుర్తించారు. ఇక విడాకుల రేటూ ఆందోళనకరంగానే ఉంది. 1920లో ఒక్క శాతానికి తక్కువగానే ఉండే విడాకులు... ఇప్పుడు 15 శాతానికి చేరాయి.

## ప్రపంచవ్యాప్తంగా డి-విటమిన్ లోపం!

ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా దాదాపు వంద కోట్ల మంది డి విటమిన్ లోపంతో బాధపడుతున్నట్లు అంచనా. ఎముకల పటిష్ఠానికి, మెదడు ఎదుగుదలకు, నాడీ వ్యవస్థను మెరుగుపరచడానికి డి విటమిన్ దోహదపడుతుంది. డి విటమిన్ దివ్య ఔషధం వంటిది. సాధారణ ఇన్‌ఫెక్షన్ల దగ్గర నుంచి గుండె జబ్బులు, కేన్సర్లను కూడా అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తుంది. శరీరానికి నిత్యం 700 నుంచి 2500 మిల్లీ గ్రాముల వరకు కాల్షియం అవసరం కాగా.. 600 నుంచి 4000 ఐయూ (ఇంటర్‌నేషనల్ యూనిట్స్) వరకు డి విటమిన్ అవసరం. వయసు, లింగ భేదాన్ని బట్టి ఈ మోతాదులను నిర్ణయిస్తారు. అయితే జీవన శైలిలో మార్పులు డి విటమిన్ లోపానికి ప్రధాన కారణమవుతోంది. ఈ విటమిన్ ఎక్కువగా సూర్యకాంతి నుంచి అందుతుంది. గుడ్లు, మేక పాలు, ఆకుకూరల్లో కొద్ది మోతాదులో లభిస్తుంది. కానీ ప్రస్తుతం నగరాల్లోని ప్రజలకు ఎండ తగలడం లేదు. దీంతో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. నీరసంగా ఉండటం, కండరాల నొప్పులు, తరచూ అనారోగ్యం బారిన పడటం, కోలుకోవడానికి ఎక్కువ సమయం తీసుకోవడం వంటి లక్షణాలు కనిపిస్తే డి విటమిన్ లోపమే కారణం కావచ్చు. రక్త పరీక్ష ద్వారా విటమిన్ స్థాయిని నిర్ధారించుకుని లోపాన్ని పూడ్చుకోవడానికి వైద్యులు సూచించే సప్లిమెంట్లు తీసుకోవాలి. అలాగే కనీసం వారానికి మూడు సార్లు 15 నిమిషాల పాటు ఎండలో తిరగాలని వైద్యులు సూచిస్తున్నారు.

## 'ఆధారే' ఆధారం!

### డ్రైవింగ్ లైసెన్సుకు, వాహనాల రిజిస్ట్రేషన్లకు 'ఆధార్' కార్డులు తప్పనిసరి!

డ్రైవింగ్ లైసెన్సులు పొందాలన్నా, వాహనాల రిజిస్ట్రేషన్లు జరగాలన్నా ఇక 'ఆధార్' కార్డులు తప్పనిసరి కానున్నాయి. ఈ మేరకు రవాణా చట్టంలో మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇప్పటికే వంటగ్యాస్‌ను ఆధార్‌తో లంకె పెట్టిన సర్కారు... ఇదే క్రమంలో డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాల రిజిస్ట్రేషన్లను కూడా ఆ జాబితాలో చేర్చింది. ఈ నిబంధనను ఇప్పటికిప్పుడు 'తప్పనిసరి' చేయరాదని, 'ఆధార్' అనుసంధానిత డ్రైవింగ్ లైసెన్సుల జారీ, వాహనాల రిజిస్ట్రేషన్లకు సంబంధించి కొంత వెసులుబాటు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆధార్ కార్డు ఉంటేనే డ్రైవింగ్ లైసెన్సుల జారీ, వాహనాల రిజిస్ట్రేషన్లు తదితర ప్రక్రియలను ముందుగా కొన్ని జిల్లాలకే పరిమితం చేయాలన్న ప్రతిపాదనలకూ ప్రభుత్వం పరిశీలిస్తోంది.






(మొదటిపేజీ తరువాయి...)

మరెంతమంది ప్రాణాలు పోగొట్టుకున్నారో ఎంతమంది నిరాశ్రయులయ్యారో తేల్చి చెబుతున్నామేగాని నివారించలేకపోతున్నాం.

ప్రస్తుతం అటువంటి జ్ఞానం మనిషికి ఇంకా అందలేదని చెప్పవచ్చు. ప్రకృతి భీభత్సాన్ని అరికట్టాలంటే దేవుడే శరణ్యం. ప్రకృతి ద్వారా లయమగుతున్నప్పటికంటే లయమవకముందే లయకర్తయైన దేవుని వేడుట సమంజసం.

ఈ విషయం ఆధ్యాత్మిక నాయకులెందరో మనకు ప్రతిదినం అనేక విధాలా విన్పిస్తూనే ఉన్నారు. దేవుని స్వరూపాలైన మనుష్యులు లయమగుట దేవునికిష్టమా? కాదనే చెబుతుంది బైబిలు. మనుష్యులు తమ దుష్ట తలంపులు విడిచి నీతి న్యాయములననుసరించి జీవించాలంటుంది. ఆలాగున మనం జీవిస్తే లయకర్తయైన దేవుడు మనల్ని అనుక్షణం కాపాడతాడని బైబిల్లో అనేక వచనాలు సాక్ష్యమిస్తుంటాయి. దేవుని శక్తిని, జ్ఞానమును, సంకల్పమును, ఆసక్తిని, మనస్సును ఆయన కుమారునిగా క్రైస్తవులచే కొలువబడుచున్న యేసుక్రీస్తు బయల్పరచినట్లు మరెవరూ బయల్పరచలేదని క్రైస్తవపండితుల నమ్మకం. మనుష్యులు లయం కాకుండుటకై బైబిల్లోనున్న మరి కొన్ని వచనాలు చూద్దామా మరి......

★ **నీ తండ్రి అన్న పానములు కలిగి నీతి న్యాయముల ననుసరించుచు క్షేమముగా ఉండలేదా? అతడు దీనులకును దరిద్రులకును న్యాయము తీర్చుచు సుఖముగా బ్రతికెను. ఆలాగున చేయుటే నన్ను తెలిసికొనుట కాదా....**

దేవుని తెలుసుకొనుటను గూర్చిన వివరణే పై వాక్యంలో వ్రాయబడింది. ఆలాగున చేయువారందరికి దేవుడెవరో తెలిసిపోతుందని లేఖనాన్ని బట్టి గ్రహించగలం. 'దేవుని గూర్చి తెలుసుకున్నవారు దెయ్యపు క్రియలు చేయగలరా? చేయలేరు'. కాబట్టి దేవున్నెరగాలంటే పై వాక్యం కొంత మాత్రమే వివరిస్తుంది. ఇది బైబిలు థియరీ. మరికొంత ఎక్కడుందో చూద్దాం......

★ **మనుష్యుడా యేది ఉత్తమమో అది నీకు తెలియజేయబడియున్నది. న్యాయముగా నడుచుకొనుటయు, కనికరము చూపగోరుటయు, దీనమనస్సు కలిగి నీ దేవుని యెదుట ప్రవర్తించుటయు, ఇంతేగదా యెహోవా నిన్నడుగుచున్నాడు.**

ప్రియులారా! పై లేఖనం చూస్తే దేవుడు మన నుండి కోరేది ఎంతసులువో అనిపిస్తుంది కదా! వాటిని ఆచరించుటవల్ల దేవునికేమి ప్రయోజనం? ప్రయోజనమంతా మనకే కదా! మనమంతా ఒకరియందొకరు పై లేఖనాల్లోవలే ఆధరణ కలిగి జీవిస్తే మనమెంతో సంతోషంగా జీవించగలం. తద్వారా మన తండ్రియైన దేవుడు ఆనందించగలరు. తన పిల్లలు సుఖశాంతులతో ఆనందంగా ఉంటేనే కదా ఏ తండ్రైనా సంతసించేది. కాబట్టి మనుష్యులందరు అలాగున జీవించాలంటే దేవుని వాక్యాన్ని మనం ప్రార్థిస్తూ ప్రకటించుట తప్పనిసరి. అలా దేవుని ఉద్దేశాలను మన బ్రతుకుల్లో నెరవేర్చుకొనుటకు ప్రయత్నిస్తూ సఫలులమవుదాం. నేడు కొన్ని దేశాలు అనేక దుశ్చర్యలకు లోనగుతున్నాయి. తద్వారా ఆయా దేశప్రజలు మానసిక క్షోభను అనుభవిస్తున్నట్లును మనకు తెలుసు. అట్టి బయాక్రాంతమగుస్థితికి మన దేశం రానందుకు దేవుని స్తుతిద్దాం. దేవుడు మన దేశం యెడల చూపుతున్న కృపనుబట్టి మరెక్కువ సువార్త ప్రకటిస్తూ ప్రార్దిద్దాం. దేశాలు కష్టాలు పాలగుటకు కారణంగా బైబిల్లో వ్రాయబడిన లేఖనాల్ని ఎలుగెత్తి చాటుదాం...

ప్రచురిద్దాం. అవి చదివి, లేక విని, గ్రహించి, ఆయా ప్రజలు మార్పుచెందునట్లు ప్రార్థిద్దాం.

దేశం క్షేమస్థితి పొందేందుకు గల ఓ కారణాన్ని చెబుతున్న దైవోక్తిని చదవండి..

★ **నరపుత్రుడా ఏ దేశమైతే విశ్వాసఘాతుకమై నా దృష్టికి పాపముచేసినదో దానికి నేను విరోధినై ప్రాణాధారమగు ఆహారము లేకుండజేసి కరువు పంపించి మనుష్యులను పశువులను నిర్మూలము చేయుదును.**

దేవుని మాటల ద్వారా ఆయన మనస్సు సంపూర్ణంగా బైబిల్లో బయల్పరచబడింది. ఆ మాటలయందు నమ్మిక ఉంచి ఆచరించు దేశాలు బహుఘనమైన ఆశీర్వాదాలతో తులతూగుతుందనుటలో సందేహం లేదు! వాక్యానికి వ్యతిరేకమైన ప్రవర్తన గల ప్రజలున్న దేశాలు అన్ని విధాలా అశాంతికి లోనగుట గమనించగలం. అందుకు నిదర్శనమే ఈ లేఖనం..

★ **యెహోవా దేశమును విసర్జించెననియు ఆయన మమ్మును కానడనియు ననుకొని, దేశమును హత్యతోను పట్టణమును తిరుగుబాటుతోను నింపియున్నారు. కాబట్టి కటాక్షముంచకయు కనికరము చూపకయు నేను వారి ప్రవర్తన ఫలమును వారనుభవింపజేసెదను.**

ప్రియమైన దేవుని వారలారా! పై లేఖనం చదివి గ్రహిస్తాంటే ఆశ్చర్యమన్పిస్తుంది కదా! దైవోద్దేశాలన్నియు ఎంతో చక్కగా వ్రాయబడియున్న బైబిలు ప్రాశిస్త్యాన్ని మనలో ఎందరు గుర్తిస్తున్నారు? వాటిని చదివి జ్ఞానవంతులై ఇతరులకు తెలియజేస్తున్నారు. ఎందరు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నారు? ఆలోచించండి!

ఎందరు క్రైస్తవులు తమ పిల్లలకు బైబిల్లో గల దేవుని మనస్సును తెలుపుతున్నారు? ఎవరిమట్టుకువారే విమర్శించుకోవాలి.. సరిచేసుకోవాలి.

★ **భూమి ఎన్నాళ్ళు దు:ఖించవలెను? దేశమంతటిలోని గడ్డి ఎన్నాళ్ళు ఎండిపోవలెను? అతడు మన అంతము చూడడని దుష్టులు చెప్పుకొనుచుండగా దేశములో నివసించువారి చెడుతనము వలన జంతువులును పక్షులును సమసిపోవుచున్నవి.**

దేవుడు దుష్టుల అంతముచూడడని అనుకోవద్దని పై లేఖనం చెబుతుంది. ఆయన దుష్టుల అంతము తప్పక చూచును. అంతకుముందే వారు మార్పు చెందాలని. నాశనమవరాదని కోరుకునే తండ్రియైన దేవుడు, ఆయనే సర్వ లోకులకు తండ్రిని బైబిలు స్పష్టీకరిస్తుంది. మన ప్రవర్తన పాపాల వల్లే దేశంలో పశువులేమీ పక్షులేమీ నశిస్తున్నాయని మనం ఎంత వేగంగా గురిస్తే అంతమంచిదని గ్రహించు కుందాం.

★ **వారు నా విషయమై విశ్వాస ఘాతకులైరి గనుక నేను దేశమును పాడుచేసెదను ఇదే ప్రభువగు యెహో వాక్కు.**

ఇంతవరకు దేవుడు దేశాన్ని దీవించాలంటే దేశనివాసులు ఎలా జీవించాలో తెలుసుకున్నాం. దేవుని ఉగ్రత దేశంపైకి ఏకారణంగా వస్తుందో కూడా తెలుసుకున్నాం. కాబట్టి మనం దేవోక్తులను అనునిత్యం ధ్యానిస్తూ మనతరము వారికి వాటిని తెలియజేయాల్సి ఉందని బైబిలు చెబుతుంది. క్రైస్తవులందరికీ ఈ బాధ్యత ఉందని గుర్తెరిగి దేవుని లేఖనాల యెడల భకభక్తులు కలిగి జీవించాలి. వాటిలోనున్న సత్యాన్ని ప్రకటించాలి. జీవముగల దేవుని మాటలు సర్వోన్నతములైనవని లోకస్తులకు ప్రేమ పూర్వకంగా తెలియజేయాలి. ఆలాగున మనం చేస్తే మన గ్రామాల నుండి మహానగరాలవరకున్న వారందరూ దీవించబడుదురు. తద్వారా దేశం సుఖశాంతులతో ఉండుటకు కారణభూతులం కాగలం. దేవుని దృష్టి యందును, మనష్యుల దృష్టి యందును ఆశీర్వాదకారకులముగా కన్పడగలం. దేవుని మాటలు లక్ష్యపెట్టక విభేదించు ఏ దేశమైనా ఏమౌతుందో పైన కొంత వివరించబడినది. మీరు అసాంతం చదివి గ్రహించారనే నమ్మిక.

★ **న్యాయము తీర్చ యెహోవా దాని మధ్యనున్నాడు; ఆయన అక్రమము చేయువాడు కాడు, అనుదినము తప్పకుండ ఆయన న్యాయ విధులను బయలుపరచును, ఆయనకు రహస్యమైనదేదియు లేదు. అయినను నీతి హీనులు సిగ్గెరుగరు. నేను అన్యజనులను పాడగును, ఒకడైన సంచరించ కుండ వారి కోటలను పాడగును, ఒకడైన సంచరించకుండ వారి వీధులను పాడుచేసి యున్నాను. జనము లేకుండను వాటి యందెవరును కాపురముండ కుండను వారి పట్టణములను లయపరచినవాడను నేనే. దాని విషయమై నా నిర్ణయమంతటి చొప్పున మీ నివాసస్థలం సర్వనాశనము కాకుండునట్లు నాయందు భయభక్తులు కలిగి శిక్షను లోబడుదురని నేననుకొంటిని గాని వారు దుష్క్రియలు చేయుట యందు అత్యాశగలవారైరి.**

దేవోగ్రత వస్తే దేశనివాసులు తాళజాలరు. రాకుండుటకై మనవంతు ప్రయత్నం మనం చేద్దాం. మనం ఆశీర్వదించబడి తద్వారా మరనేక దేశాలు దేవోక్తులెరిగి ఆచరించునట్లు చేయుటలో మనమూ ఉన్నామని ఆనందిస్తూ దైవకృపకు మరింత పాత్రులగుటకు ప్రయత్నిద్దాం.

★ **ఉరుముతోను భూకంపంతోను మహాశబ్దముతోను సుడిగాలి తుఫానులతోను దహించు అగ్ని జాలతోను సైన్యముల కధిపతియగు యెహోవా దాని శిక్షించును**

నెరవేరకుండునట్లు మన అనుదిన వాక్యపఠనంలోను, బోధల్లోను, ప్రార్థనలలోను ఉండేట్లు చూసు కుందాం. దేవుని కృప మనదేశంపై కుమ్మరించు లాగున మనం జీవిస్తూ అనేకులకు తెలియజేద్దాం.

దైవకృపకు అందరూ పాత్రులగునట్లు చేయుటకు ప్రయత్నిద్దాం.

★ **యెహోవా దీర్ఘశాంతుడు, మహా బలముగలవాడు, ఆయన దోషులను నిర్దోషులుగా ఎంచడు : యెహోవా తుఫానులోను సుడిగాలిలోను వచ్చువాడు... ఆయనకు భయపడి పర్వతములు కంపించుచు, కొండలు కరిగిపోవును. ఆయన ఎదుట భూమి కంపించును. లోకము అందలి నివాసులందరును వణుకుదురు. ఆయన ఉగ్రతను సహింప గలవాడెవడు? ఆయన కోపాగ్ని ఎదుట నిలువ గలవాడెవడు? ఆయన కోపము అగ్నివలే పారును. ఆయన కొండలను కొట్టగా అవి బద్దలగును. యెహోవా ఉత్తముడు, శ్రమ దినమందు ఆయన ఆశ్రయ దుర్గము, తనయందు నమ్మిక యుంచువారిని ఆయన ఎరుగును.**

అట్టి ఉత్తముడైన దేవున్ని కలిగి ఉండుటకు కారణమైన వాక్యాన్ని బట్టి " లయకర్త యైన మా దేవునికి స్తోత్రము"

***తరువాత మరో అంశంతో కలుస్తాం..!***

***గమనిక*** : 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచి సర్వ లోకులకు తండ్రియైన దేవుని, మన ప్రభువైన యేసుక్రీస్తుని అనేక నామాలతో వర్ణిస్తుంది. అందు ఉపమానాలుగా దేవుని సృష్టిలోగల వాటినే తీసుకుంటుంది. ఇతర మత గ్రంథాల జోలికిగాని అలాగే ఇతరుల విశ్వాసాల జోలికిగాని వెళ్లదు. ఇది ఎరుగుక అనేకులు ఇతరుల విశ్వాసాలకు సంబంధించినవాటితో సరిపోల్చుతూ యేసుక్రీస్తుని గొప్పజేయజూస్తున్నారు. అందువల్ల అనేకచోట్ల వివాదాలు రేగుట మనకు తెలిసిందే. అలా బోధించమని బైబిల్లో ఎక్కడా వ్రాయబడలేదు. అందుక్కారణం ప్రభువు అలా చెప్పలేదుగాబట్టి. ప్రభువు 'సువార్త' ప్రకటించేపని అప్పగించారు. 'సువార్త'ంటే ఏంటో బైబిల్లో వ్రాయబడింది. అది ఎరుగకే అట్టివారు తమ ఇష్టానుసారంగా, తమకిష్టమైనట్లు బోధిస్తూ వివాదాస్పదులౌతున్నారు. క్రైస్తవులకది తగదు సుమా!

# యేసును చూడగోరెను గాని..!

ఒకానొక దినమున యెరికో పట్టణములో సుంకపు గుత్తదారుడు **(Chief Tax Collector)**, ధనవంతుడును, అచటి జనులందరి దృష్టిలో పాపియైన మనుష్యుడగు జక్కయ్య అనునతడు సదరు నగర సంచారమున గల యేసును ఎవరోయని చూడగోరెను. ఆయన రాకతో చుట్టూ జనులు చేరి గుంపులుగా గుమికూడి యున్నందున భౌతికముగ పొట్టివాడైన జక్కయ్య యేసుని చూడగోరి ఆసక్తితో పరుగులు తీసి చెంతనున్న మేడి చెట్టెక్కెను.

యేసు ఆశ్చర్యకరుడని, ఆలోచన కర్తయని, సమాధానాధిపతియనియు ప్రవక్తయైన యెషయా (9:6) ముందుగా వ్రాసిన వివరణ జక్కయ్యకు తెలిసియున్నదా? ఆయనే రక్షకుడని (మత్తయి 1:21, లూకా 2:11), తన పాపములనుండి రక్షించునని తెలియునా? 'దేవుడు మనకు తోడు' అను అర్థమిచ్చు ఇమ్మానుయేలను (మత్తయి 1:23) పేరుగలవాడు, అభిషక్తుడను క్రీస్తు (2:11) లేదా రాబోవు మెస్సీయ (యోహాను 4:25,26) ఆయనేయని గుర్తించినాడా? పెండ్లి కుమారుడు (మత్తయి 9:15), మనుష్యకుమారుడు (8:20) అని యేసుకు మారు పేర్లుగలవని వినియుండెనా? లేక జీవాహారము (యోహాను 6:51), వెలుగు (8:12), పరలోక మార్గము, సత్యము, జీవము (14:6) ఆయనేయని ఆయన తెలుపుట గమనించినాడా? దేవుని గొర్రెపిల్ల (1:29) అని కూడా పిలువబడినట్లు గ్రహించినాడా? యేసే ప్రభువని (అపొ.కా. 8:16 & ఎఫెసీ 5:20), కడపటి ఆదామని (1 కొరింథీ 15:45), సర్వాధిపతి (పాలించే రాజు) (1తిమోతి 6:15)యని, రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువని (6:15), శ్రీమంతుడని (6:15) మరియు దేవునికి నరులకును మధ్యవర్తి (2:5)అని వినియున్నాడా? బహుశ ఆయన దావీదు సంతానమని (2తిమోతి 2:8) ఎరిగి యుండవచ్చును. ఆయన ప్రధాన యాజకుడయినా (హెబ్రీ 6:20), సజీవమైన రాయిగా చెప్పబడినా (1పేతురు 2:4), ప్రధాన కాపరియైనా (5:4) లేదా అమూల్యమైన మూలరాయిగా పేర్కొనబడినా (2:6,7) ఆ విషయం జక్కయ్యకు తెలియక పోవచ్చును. యేసు దేవుని కుమారునిగా (1యోహాను 5:13) అంగీకరించబడినట్లు (మత్తయి 16:16) లేక యూదా గోత్రపు సింహమని (ప్రకటన 5:5) తెలియబడకపోవచ్చును. **దేవుని వాక్యమే యేసు నామమని (19:13) నేటికీ కొందరికి తెలియకున్నట్లు నాడు జక్కయ్యకు కూడ తెలియబడకపోవచ్చును.**

యేసు ఆ చోటికి వచ్చినప్పుడు మేడిచెట్టెక్కిన జక్కయ్యను కనుగొని అతన్ని చెట్టుదించి, యింట సంతోషముతో చేర్చు కొనబడి వానితో బసచేసెను. ఫలితముగా జక్కయ్య తన ఆస్తిలో సగము పేదలకును, అన్యాయముగ సంపాదించిన దాని



**బ్రదర్ ఎస్.ఆర్. తిరుగుళ్ల**
**చీపురుపల్లి**

లో ఒకటికి నాలు గంతలు చొప్పున తిరిగి ఎవనిది వానికి చెల్లించుటకు నిర్ణయించెను. అతనిలో వచ్చిన మార్పుకు ప్రతిగా యేసు జక్కయ్య యింటికి రక్షణననుగ్రహించి, అతనిని కూడ అబ్రహాము కుమారునిగా ప్రకటించుటయేగాక, తాను పరము నుండి ఇలకు దిగివచ్చిన కారణమును 'నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెనని' అతనికి వ్యక్తపరచెను (లూకా 19:10)

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
సంపుటి : 7 సంచిక : 20 2013 జూలై 16-31



# తృప్తి... కలిగుండాలి!

ఉన్నదాంట్లోనే తృప్తికలిగుండాలని అందరూ చెప్పేవారే! కాని ఆచరించేవారే అతి తక్కువ. నిజానికి ప్రతి మనిషి అలానే తృప్తిచెందడం మొదలెడ్తే పురోగతి అక్కడితోనే ఆగిపోయుండేదన్నది నిజం! ఎందరో మహానుభావులు ఉన్నవాటితోనే సరిపెట్టుకోక సాటిమానవులకు మరింకేదైనా మేలు చెయ్యాలని ఆశించారు. వారి కృషి ఫలితంగానే మన తరం వారందరూ ఎన్నో ప్రయోజనకరమైన వస్తువులను, వైజ్ఞానిక పరికరాలను చూడగలిగాం, ఇకముందు కూడా మరెన్నో చూడగలం. అట్టివాటినెన్నిటినో కనిపెట్టి రాబోయే తరాలకు అందించిన మహానుభావులను ఈ సమయంలో ఓ సారి తలంచుకొని కృతజ్ఞతలర్పిద్దాం. అయితే వారు ఉన్నవాటితో తృప్తిచెందలేదంటే కారణం.... దానికో అర్థం పరమార్థం ఉన్నాయని వారి అసంతృప్తే మరెన్నో ఆవిష్కరణలకు నాంది అయిందని మనకు తెలుసు. వారు సాటివారికోరకు మేలైనవి అందించారు. అలా అందించుటకు ఆయాసమయాల్లో వారి దగ్గరున్న వనరులనే వినియోగించుకున్నారు. వాటితోనే తృప్తి చెంది రాబోవు తరాలకు అనుహ్యమైన వాటిని అందించారు. వారి తృప్తిలో సంతృప్తి కనబడుతుంది. వారి అసంతృప్తి తర్వాత తరాలకు దీవెనగా మారింది. ఆలోచిస్తే ఇందెంతో గొప్ప విషయంగా కన్పడుతుంది. మరి నేటి దినాల్లో మనిషి తృప్తి దేంట్లో చెందాలి? అసంతృప్తి దేంట్లో చెందాలి? అన్నది ఆలోచించాలి.

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక :** పాఠకులకు! మీ సలహాలు, ఆర్టికల్స్, ఉత్తరాలు, చెక్కులు మరియు డిడిలు పంపాల్సిన చిరునామా : పోస్ట్ బాక్స్ నెం. : 2, ఓల్డ్ డైరీ ఫారమ్ పోస్టు, ఆదర్శనగర్, విశాఖపట్నం- 40.

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9490266640, 9346960601 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు . అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

CHRISTAVANAADU ON LINE A/C
Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, 1396 - Adarsha Nagar Branch, Visakha-530 040. IFSC Code : ANDB0001396

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

★ 'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట



బ్రదర్ వై.ఎల్. రవిరాజు
ఎడిటర్ పెద్ద కుమారుడు

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతంతా దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమేనని తెలియజెప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.**

ఆలోచన మనిషిని నడిపిస్తున్న సాధనం. మనిషి జీవిత కాలంలో ఆలోచనే ముఖ్య భూమిక పోషిస్తుంది. అది మంచిదైనా, చెడ్డదైనా మన జీవితాన్ని అదే నడిపిస్తుంది. కొందరి ఆలోచనలు సమాజానికి కీడు దిశగా ప్రయానిస్తుంటాయి. గాని అవే ఆలోచనలు మేలుకై వినియోగిస్తే ప్రపంచమంతా శాంతివంతమగు తుందనుటలో ఎలాంటి సందేహం లేదు. శాంతి కలగాలంటే కేవలం యేసుక్రీస్తు వలనే అవుతుందని బైబిల్లో లేఖనాలు చెబుతున్నాయి. శాంతి సమాధానాలకు కర్తయైన యేసుక్రీస్తు తన జీవితకాలంలో తన స్వజనుల యెదుట అనేక కార్యాలు, బోధనలు, స్వస్థతలు చేసారు. అయినా సరే ఆయన చేసిన సేవలు ఎంతో మంది గుర్తించకపోగా అనేక విమర్శలు చేసి ఆయనను కించపరిచారు. చివరకు ఆయనను 'శిలువ వేయండి' అన్న నినాదాలు చేసేంతగా అప్పటి తరం వారున్నారని బైబిల్లో చూగడలం. అందుకు అక్షరసాక్ష్యంగా బైబిల్లో **'వారి కేకలే గెలిచెను'** అని వ్రాయబడింది. చూచారా యేసు దేవుని ఆలోచనల చొప్పున నడిచినందుకు లోకులచే వ్యతిరేకించబడ్డారు. శిలువ వేయబడ్డారు. ఆ జనుల యెదుట చేసిన ఆశ్చర్యకార్యాలు, క్రియలు, బోధలు ఎందరు గుర్తించారు? మరెవరు వాటి విషయమై ఆలోచించారు? వారేగాని ఆలోచించగలిగితే నాడు యేసు శిలువ వేయబడేవారే కాదు. తన కుమారున్ని చంపేస్తున్నారని, వారిని అంతం చేయాలని దేవుడు ఆలోచించలేదు. వారి దురాలోచనలో కూడా దేవుడు మనపై ప్రేమతో మన రక్షణకు సంబంధించిన క్రియలనే జరిగించారు. తద్వారా మన నిమిత్తమై రక్షణను ఏర్పాటుచేసారు. చూచారా దేవుని ఆలోచనలు మన జ్ఞానానికి ఎంత అతీతమో. **యేసే గాని శిలువ వేయబడకపోతే మనకు నేడు రక్షణ అనేది ఉండేదే కాదు. యేసు 'క్రీస్తు'గా పిలువబడేవారే కాదు. లోకానికి శకపురుషుడు అయ్యివుండే వారే కాదు.** యేసుక్రీస్తు తదనంతరం ఆయన శిష్యులు బోధించేటప్పుడు....

**★ మీరు సిలువవేసిన యీ యేసునే దేవుడు 'ప్రభువు' గాను 'క్రీస్తు'గాను నియమించెను.**

నాడు జనసమూహాలకు శిష్యులు హెచ్చరిస్తూ బోధిస్తున్న సందర్భంలో పై మాటను వారికి చెప్పారు.

**★ వారు ఈ మాటలు విని హృదయములో నొచ్చుకొని...**

ఈ మాటలను విన్న వారు ఆలోచించుట మొదలు పెట్టడం ప్రారంభించారు. తమ హృదయంలో నొచ్చుకున్నారని వ్రాయబడింది. నొచ్చుకొనుటను మూల బాషలో 'పొడువబడి' అని చెప్పబడింది. యేసుక్రీస్తు బ్రతికున్నప్పుడు ఆయనను శిలువ వేయండి అని కేకలు వేసిన జనసమూహాల్లో అనేకులు తర్వాతి దినాల్లో మార్పు చెందినట్లు బైబిల్లో చదివి గ్రహించగలం. అలా నాడు వారి హృదయాల్లో గల మలినాలను యేసు రక్తంలో కడుగుకొనుటకు సిద్ధపడ్డారు. అందుక్కారణం వారిలో కలిగిన దైవాలోచనలే. వారు ఆలోచించడం ఎప్పుడైతే మొదలుపెట్టారో వెంటనే వారు బాప్తిస్మం పొందారు. మారుమనస్సు పొందుటకు అంగీకరించారు. దీనిబట్టి మార్పుకు పునాది ఆలోచనేనను నిర్వివాదాంశం. నేడు క్రైస్తవులైతే వారి ఆలోచనలు వారికోసమే గాని దేవుని కోసం ఏమాత్రం ఆలోచించుట లేదనుట కొంత బాధకరమే. ఎందుకంటే క్రైస్తవులందరూ దేవుని ఆలోచనల నిమిత్తం బ్రతికితే ఇప్పటికే ప్రపంచమంతా దేవున్ని అంగీకరించి యుండేది.. అందరూ క్రైస్తవులుగానే పిలువబడేవారు. ఎవరు చేయవలసిన పని వారు ఆలోచించి చేయకపోవుట వలనే ఈ దుస్థితి. ఎవరి కుటుంబం పట్ల వారు ఆలోచించే దాంట్లో కొంతైనా దేవునికోసం ఆలోచిస్తే వారి జీవితాలకు మంచిదని మరోసారి విన్నవించుకుంటున్నా. మీరు దేవునికై ఆలోచించండి. దేవుడు మీకోసమే కాదు గాని మీ వారందరికోసం ఎంతో ఉన్నతంగా ఆలోచిస్తారు. ఎందుకంటే మనం మన వారి కోసం ఆలోచించేది వారు మన కళ్లముందు ఉన్నంతవరకే గాని, దేవుడు వారు ఎక్కడ ఉన్న వారికి కాపుదలను ఇస్తారు. మనలో అనేకులు వేరే మతాలలో నుండి దేవుని మార్గంలోకి వచ్చినవారమే. అలా రావటానికి కారణం ఏంటని ఎప్పుడైన ఆలోచించారా? అసలు ఎందుకు వచ్చాం? అని ఇప్పుడైన ఒకసారి ఆలోచించరా? ఆలోచిస్తే మీకే అర్థమైపోతుంది దేవుని ఏర్పాటు ఏంటో! ఏ మనిషినైనా మనకు అవసరమైతేనే ఉద్యోగాల్లో నియమించుతాం. మనకు అనవసరంగా ఏ ఉద్యోగిని నియమించముగదా! మరి దేవుడు కూడా మనతో పని ఉందనే పిలిచుంటారని గ్రహించాలి. ఆ పని ఏంటో మనం గుర్తించగలిగి ముందుకు సాగాలి. మున్ముందుకు సాగేట్లు దేవుడే సహకరిస్తారన్నది మా భరోసా. అంతేగాని దేవుని చేతిలో పనికిరాని సాధనంగా మారుట ఎంతవరకు న్యాయం? ఆలోచించాలి. మనం ఆయన చేతిలో బాణాలమే గాని పనికిరాని సాధానాలం కామని గుర్తించండి. పనికిరాని వాటిని ఏమంటారో తెలుసుకదా! వ్యర్థమైనవంటారు.అంటే ఎందుకు పనికిరానివని. అదే ఇంగ్లీషులోనైతే 'స్క్రాప్ మెటీరియల్' అంటారు. ఇంగ్లీషులో ఎందుకు చెప్పానంటే కొందరు తెలుగు స్పష్టంగా మాట్లాడగలిగి కూడా ఇంగ్లీషులో పండితులుగా కన్పర్చుకోవాలని ప్రయత్నిస్తుంటారు. అందుకే ఇంగ్లీషులో చెప్పాను. ఇప్పటికే మీలో ఎవరైనా దేవుని చేతిలో అలాంటి పనికిరాని సాధానాలుగా ఉంటే మారండి! అట్టివారిని దేవుడు వాడుకోరు. పారవేస్తారన్నది గుర్తించండి. దేవుని చిత్తం తెలుసుకొని పనికొచ్చే సాధనంగా తయారవ్వండి. తన బిడ్డలందరిని ఉన్నత స్థితికి చేర్చాలన్నదే దేవుని కోరిక.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్, వై.ఎల్. రవిరాజు ఫోన్ : 9985656511

***ఎందుకు?! :*** 'క్రైస్తవనాడు'లో హైందవపండితులు, ఇతరులు, సినిమావాళ్లు చెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆయా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు, సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయాల సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు ఇంత ఘనతిచ్చారు దేవుడు! అందుకు 'దేవునికి స్తోత్రము'.

*డి.డి లు / ఎం.ఓ లు పంపవలసిన చిరునామా :* POST BOX NO. : 2, OLD DAIRY FARM POST
ADARSHA NAGAR, VISAKHAPATNAM - 530 040.
*Head Office :* Christavanaadu, 18-441/5, Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili, Old dairy farm (Po), Visakhapatnam - 530 040. Andhra Pradesh, India.
9346960601, 9490266640
christavanaadu1@yahoo.co.in,christavanaadu@gmail.com / y_kanakaraju1@yahoo.co.in

# ఉప్పు వేయబడిన జీవితము



రెవ.డా. ఎం. ఎ. పాల్

యెరికో పట్టణపు వారు ఆ పట్టణపు నీళ్లు మంచివి కావని, భూమియు నిస్సారమైనదని ఎలీషాతో చెప్పగా - ఆయన క్రొత్త పాత్రలో ఉప్పువేసి నా యొద్దకు తీసుకొని రండని వారితో చెప్పెను. వారు దాని తీసుకొని రాగా అతడు ఆ నీటి ఊట యొద్దకు పోయి అందులో ఉప్పువేసి - యెహోవా సెలవిచ్చునదేమనగా - **ఆ నీటిని నేను బాగుచేసియున్నాను గనుక ఇక దీనివలన మరణము కలుగకపోవును, భూమియు నిస్సారముగా ఉండదు అనెను. కాబట్టి నేటివరకు ఆ నీరు మంచిదైయుండెను. 2 రాజులు 2:19-22**

యెరికో శపించబడిన పట్టణము. అది లోకం దృష్టిలో అందమైన పట్టణము. దాని ప్రాకారముల పునాదులు 30 అడుగులు లోతుగా వేయబడినవి. ఇశ్రాయేలీయులు **'దేవునిని స్తుతిస్తూ'** ఏడు దినములు ఆ పట్టణము చుట్టూ తిరిగినప్పుడు ఏ ఆయుధము ప్రయోగించకుండానే ప్రాకారములు కూలిపోయినవి: వారు ఆ పట్టణమును కాల్చివేసారు. **"స్తుతిలో అంత శక్తి ఉన్నది".** స్తుతించువారి యెదుట సాతానుడు, అతని అనుచరులు నిలువలేరు. దేవుని పిల్లలకు అవరోధముగా ఉన్న ఆ పట్టణము నిర్మూలమైపోయినది.

**ఒక వ్యక్తి యొక్క ప్రవృత్తి అతని ఉన్నతిని నిర్ణయిస్తుంది (Attitude determines Altitude).** దేవునిని స్తుతించుట ప్రవృత్తిగా గల వ్యక్తి హెచ్చింపబడతాడు. "నన్ను ఘనపరచువానిని నేను ఘనపరుస్తాను'' **(1 సమూయేలు 2:31).** "స్తుతియాగము అర్పించువాడు నన్ను మహిమ పరచుచున్నాడు గనుక నా రక్షణ అతనికి చూపించెదను'' **(కీర్తనలు 50:23).** స్తుతించువారు దేవుని కాపుదలను అనునిత్యము అనుభవిస్తారు. దావీదు "నేను ఎల్లప్పుడు దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించెదను'' అని **(కీర్తనలు 53:6)** చెప్పుచున్నాడు. **"స్తుతించు'** ప్రవృత్తి గొర్రెల కాపరియైన దావీదును, మహారాజు స్థాయికి హెచ్చించింది. ఇది స్తుతిలోని ఆశీర్వాదము.

ఎలీషా ఒక భూస్వామ్య కుటుంబానికి చెందిన యువ్వనుడు. దైవజనుడైన ఏలీయా తనను వెంబండించమని చెప్పినపుడు అతడు హృదయపూర్వకంగా వెంబడించాడు. ఏలీయా కలిగియున్న దేవుని అభిషేకాన్ని తాను కలిగియుండాలని కోరుచున్నాడు. అందుకు గుర్తుగా ఏలీయా దుప్పటి తనమీద పడాలని ఆశపడ్డాడు. **"ఆశగల ప్రాణాన్ని తృప్తిపరిచే దేవుడు''** అగ్నిరథములలో ఏలీయా పరమునకు వెళ్ళు చున్నప్పుడు అతని దుప్పటి ఎలీషాపై పడినది. దేవుని ఆత్మ కార్యాలు ఏలీయా కంటే ఎలీషా సేవాజీవతంలో రెట్టింపు జరిగాయి. ఎలీషా దేనికొరకు ఆశపడ్డాడు? తన గురువైన ఏలీయా మీదనున్న దేవుని శక్తికొరకు; మరి మీరు దేనికొరకు అశపడుచున్నారు? ఈ లోక ఐశ్వర్యము పొందుటయే మీ హృదయాలోచనైతే అది ఎప్పుడైనా రెక్కలు ధరించి ఎగిరిపోవచ్చు. ఆత్మ ఫలములు ఫలించుట మీ వాంఛయైతే, అవి చివరివరకు మీలో ఫలించి, మీకు నిత్యజీవాన్ని అనుగ్రహిస్తాయి.

దైవజనుడైన ఎలీషాను యెరికో పట్టణపువారూ ఏలినవాడా! అని సంబోధిస్తున్నారు. ఇది దైవజనుని పట్ల వారికున్న గౌరవానికి సాదృశ్యం. ఈ దినాలలో సేవచేస్తున్న కొందరు దేవునికి బదులుగా మనుష్యులను ఘనపరుస్తూ సాగిపోవుట వలన **"సమాజములో గౌరవాన్ని"** కోల్పోతున్నారు. ప్రజలు ఎలీషాను గౌరవించుటకు కారణమేమి? అతడు మనుష్యల (రాజుల) ను సంతోషపెట్టుటకు ప్రయత్నించక, దేవునిని మాత్రమే ఘనపరిచినందువలన; తన జీవితాన్ని దేవునికి సజీవయాగముగా సమర్పించుకోవటం వలన; ఈ లోక మర్యాదను అనుసరింపకపోవుట వలననే. దేవునిని సంతోసపెట్టువారైతే మిమ్మును బట్టి దేవుడు ఆనందిస్తాడు; అన్యజనులు సయితం మిమ్మును గౌరవిస్తారు.

యెరికో పట్టణపు నీరు చెడిపోయి ఉన్నదని, భూమి నిస్సారమైనదని ప్రజలు ఎలీషాతో చెప్పారు. దీనివలన ప్రజలు ఎంతో వేదన చెందుతున్నారు. ఈ పట్టణము శపింపబడిన అనుభవాలలో కొనసాగుటకు గల కారణమేమి? **"సత్యమును, కనికరమును, దేవుని గూర్చిన జ్ఞానమును దేశమందు లేకపోవుట వలన దేశము ప్రలాపించుచున్నది; దాని పశువులును, ఆకాశ పక్షులును, కాపురస్తులందరును క్షీణించుచున్నారు"** (హోషేయ 3:1-3). పాపము ఆ పట్టణపు అపవిత్రతకు హేతువైంది. అంతట ఎలీషా వారితో - ఒక క్రొత్తపాత్రను తెమ్మని చెప్పుటను గమనించగలము. 'క్రొత్తపాత్ర' శుద్ధీకరించబడిన హృదయమును తెలియజేస్తుంది. పాపపు స్వభావముతో నింపబడిన హృదయమును ప్రభువైన యేసుక్రీస్తు రక్తం మాత్రమే పవిత్రపరచగలదు.

ప్రభువైన యేసుక్రీస్తూ **"మీరు లోకమునకు ఉప్పయి ఉన్నారు"** (మత్తయి 5:13) అన్నారు. ఉప్పు వేయబడిన జీవితము ఎలా ఉంటుంది?

### ఉప్పు తన స్వీయ లక్షణాన్ని కోల్పోతుంది:

"ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను'' (2 కొరిథి 5:17). యేసు ప్రభువును రక్షకునిగా అంగీకరించిన వ్యక్తి దేవుని వాక్యముతో (ఉప్పుతో) నింపబడినప్పుడు అతడు క్రీస్తును ప్రతిబింబింపజేయగలడు; అప్పటివరకు అతనిలో ఉన్న అహంకారము, గర్వము, స్వార్థము, అసూయ, ద్వేషము మొ॥గు శరీరకార్యాలు నశించిపోతాయి. అతడు నూతన సృష్టిగా మారి సమాజములో ఇతరులకు తన జీవితం ద్వారా క్రీస్తును ప్రత్యక్షపరచగలడు. ఇంకనూ స్వచిత్తము ఒక వ్యక్తిలో క్రియ చేస్తూ ఉంటే అతడు ఉప్పువేయబడిన (క్రీస్తును కలిగిన) జీవితము కలిగినవాడు కాదు అని గ్రహించవచ్చు. దైవజనుడైన పౌలు దమస్కు మార్గములో క్రీస్తును ఎదుర్కొన్నప్పుడు అతనిలో ఉన్న గర్వము, అహంకారము, ప్రేమహీనత, ద్వేషము హరించిపోయాయి. తాను ద్వేషించిన **"యేసు"** ను **దేవుని కుమారుడని** అనేక ప్రాంతంములలో సాక్ష్యమిచ్చాడు.

### ఉప్పు రుచినిస్తుంది:

**క్రొత్త పాత్రలో ఉప్పు తీసుకొనివచ్చి, ఆ నీటి ఊటలో వేయగా నీరు మంచిదైపోయి, భూమి సారము కలిగినదిగా మారెను (2 రాజులు 2:22).** పాపపు ఊబిలో ఉన్నవారు శాపగ్రస్తమైన జీవితాన్ని గడుపుతూ ఉంటారు. వారి ప్రవర్తన అంతయూ అపవిత్రతతో నిండియుంటుంది. అలాంటివారు దేవునితోను మానవులతోను సమాధానముగా ఉండలేరు. వారు స్వార్థపరులుగాను, అహంకార స్వభావమును కలిగిన వారుగాను ఉంటారు. అలాంటి వారి జీవతములు వాక్యమయున్న క్రీస్తుతో నింపబడినపుడు అది రుచికరమైన జీవితము అవుతుంది. వారి సాక్ష్యము పరిమళిస్తుంది.

దైవజనుడు చెడిపోయిన ఆ ఉటలో ఎప్పుడైతే ఉప్పు వేసాడో, ఆ నీరు రుచికరముగా మారినది. ప్రజలు అందరూ సంతోషించారు. భూమి సస్య శ్యామలమయింది. ఉప్పు నీటిని రుచికరముగా మార్చినది. ప్రతి వంటకములోను తగుమాత్రం ఉప్పువేస్తేనే రుచిగా ఉంటుందని అందరికీ తెలుసు. ఉప్పులేని వంటకం రుచినివ్వదు కదా! అలాగే దేవుని వాక్యమైయున్న క్రీస్తు (ఉప్పు) ఒక వ్యక్తి జీవితంలో ప్రవేశించినపుడు అతడు అనేకులకు ఆశీర్వాదకరంగా ఉంటాడు; కారణం మోనకరమైన అతని హృదయమును క్రీస్తు శుద్ధిచేసినందు వలననే. యేసుక్రీస్తు ఎవరి జీవతంలో ప్రవేశిస్తాడో వారిజీవితం ఫలభరితంగా ఉంటుంది. వారు నశించిపోయె లోకానికి దీవెనకరముగా ఉంటారు.

### ఉప్పు నిరుపయోగమైన దానిని ప్రయోజనకరముగా చేస్తుంది:

**మీ సంభాషన ఉప్పు వేసినట్లు కృపాసహితముగా ఉండాలి (కొలస్సీ 4:6).** ఈ దినాలలో యేసు ప్రభువును విశ్వసించిన వారి మాటలు, ఆలోచనలు, దర్శనములు ఆయనను మహిమ పరచునట్లు లేకపోవుట శోచనీయం. దేవుని వాక్యముతో మీ హృదయము నింపబడియుంటే మీ ప్రవర్తన, మీ తలంపులు, మీ సంభాషణ దేవుని వాక్యానుసారమైనదిగాను, అనేకులకు ఆదర్శముగాను ఉంటాయి.

ఉప్పు వేయబడిన జీవితము ఇతరుల జీవితాలను ప్రభావితం చేస్తుంది. ఉప్పులేని జీవితం ఇతరులను పాడుచెస్తుంది. మీ సాక్ష్యము సమాజాన్ని ప్రభావితము చేయలేకపోతే, నిస్సారమైన ఉప్పువలె మీరు త్రొక్కివేయబడతారు. అలాంటి దుస్థితి క్రైస్తవులమని చెప్పుకుంటున్నవారికి కలుగకూడదని నా ప్రార్థన.

పెంతెకొస్తు పండుగ దినాన పరిశుద్ధాత్మ దేవుడు మేడగదిలో ఉన్నవారిని దర్శించినపుడు వారు క్రొత్త భాషలు మాట్లాడారు. జీవజలములు వారిలోనుండి ప్రవహించగా 3 వేల జీవితాలకు క్షేమాభివృద్ధి కలిగింది.

### ఉప్పు భద్రపరుస్తుంది:

**క్రీస్తు యేసునందున్నవారికి ఏ శిక్షావిధియు లేదు (రోమా 8:1).** ఉప్పు ఒక పదార్ధమును నిల్వ చేయుటకు దోహదపడుతుంది. ఈజిప్టు లాంటి దేశాలలో మృతదేహాలను (మమ్మీ) భద్రపరచడానికి వాడే పదార్ధాలలో ఉప్పు ప్రముఖమైనదిగా చెప్పవచ్చు. నశించిపోయే మానవాళిని క్రీస్తు ఆయన కృపలో భద్రపరుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము కాగా, క్రీస్తును కలిగియున్నవారు నిత్యజీవానికి వారసులవుతారు. క్రీస్తు వారిని అంతం వరకు భద్రపరుస్తాడు. ఆయనకు అప్పగించబడిన దానిని అంతము వరకు కాపాడుటకు శక్తి గలవాడు **(2 తిమోతి 1:12).**

ప్రియులారా! లోకానికి ఉప్పయియున్న మీరు ఆత్మలభారంతో పరుగెత్తాలి. అప్పుడు మీ ప్రయాస, మీ ప్రవేశము వ్యర్థము కాదు. మీ జీవితం రుచికరమైనదిగా, స్వబుద్ధిని ఆధారము చేసికొననిదిగా, నశించిపోతున్న వారిని ప్రభువైన యేసుక్రీస్తు వైపు నడిపించేదిగా, ఇతరులకు క్షేమాభివృద్ధిని కలిగించునదిగా ఉండాలని నా ఆకాంక్ష. దేవుడు మిమ్మును దీవించును గాక!

## రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో వాక్యానుసారంగా వివరించే అంశాలు...!

❑ క్రైస్తవులకు ముగ్గురు దేవుళ్ళా?! ❑ యేసుక్రీస్తు దేవుడు కారా? ❑ 'సిలువ, దానికో ఛున్నీ' (సిలువ, దానికో ఛున్నీలాంటి వస్త్రం ఉన్న చిత్రాలు చూపే క్రైస్తవులు విశ్వాసులకు నేర్పేదేంటి? అవి చూపుకి అందంగా కన్పడినంతమాత్రాన దేవుని వాక్యానికి అనుకూలమని భావించవచ్చా?) ❑ యేసుక్రీస్తు ఫొటో ఇంట్లో ఉండొచ్చా? ఉండకూడదా? ❑ క్రీస్తు సంఘమే పరలోకం వెళ్తుందా? ❑ వివాహాల్లో హిందూ సాంప్రదాయాలు పాటించొచ్చా? ❑ మూడుముళ్ళు... తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలకు సాదృశ్యమా? ❑ యెరూషలేమును గూర్చి క్రైస్తవ టి.వి.చానళ్లలో చెబుతున్నది లేఖనానుకూలమా? ❑ బైబిల్‌పై క్రైస్తవేతరుల, ఇస్లాం బోధకుల ప్రశ్నలకు జవాబులు ❑ తప్పుడు బోధకుల నోళ్లు మూయించేది విశ్వాసులే! ❑ ప్రార్ధనా వీరులా..?! ❑ స్వస్థతావరం గల భక్తులా..? ❑ ప్రవచనాలు చెప్పగలరా..? ❑ పరిచర్యా ముసుగులో ఆస్తులు కూర్చుకొనుట తగునా? ❑ తీర్పు తీర్చకూడదా? ❑ సేవకులను ఏమీ అనరాదా? ❑ షరరబ్బబ్బబ్బబ్బ ఇదో భాషా? ❑ తెలుగు బైబిల్లో తప్పులున్నాయా? ❑ హీబ్రూ గ్రీకు భాషలు నేర్చుకొనుట తప్పనిసరా..? ❑ 'బహిరంగంగానే అబద్ధాలు' (సభల్లో... 'ఇదిగో ఇక్కడ పరిశుద్ధాత్మ దేవుడు సంచరిస్తున్నాడు', "ఆయన గాయపడిన హస్తం మనపై అల్లాడుచుండుట చూస్తున్నా.." అనుట వింటాం! ఆ మాటలు నమ్మవచ్చా..?) ❑ సంఘాల్లో, ఫెలోషిప్పుల్లో రాజకీయాలు? ❑ బైబిల్ ఎరుగని కాపర్ల, నాయకుల పిల్లలు! ❑ 'మొదట యేసే తర్వాతంతా కాసే!' (మొదట్లో 'యేసు' ప్రభువు! తర్వాతి దినాల్లో 'కాసు' ప్రభువే!) ❑ రూపాయలకు డిగ్రీలు, డాక్టరేట్లు అమ్ముకుంటున్న బోగస్ బైబిల్ కాలేజీలు! ❑ అనాధలను ఆదరిస్తామంటూ అడుక్కుతింటున్నవారెందరో! 'సొమ్ము అనాధలది సోకు వీళ్ళది, వీరి పిల్లలది'. ❑ ఆశీర్వాదమంటే స్కార్పియో, స్కోడా కార్లు, మేడలేనా? ❑ 'సేవకివ్వబడిన సొమ్ములు ఆస్తులుగా మారుతున్న వైనం!' (సేవకివ్వబడిన సొమ్ములతో ఎకరాలకు ఎకరాలు స్థలాల్లో క్యాంపస్‌లు నిర్మించుకొనుటను బైబిల్ సమర్థిస్తుందా?) ❑ రూమాళ్ల వ్యాపారం ❑ 'మోసాల్లో ఇదోరకం!' (మా టి.వి. ప్రోగ్రాం స్పాన్సర్ చేసి బాగుపడ్డారు) ❑ దెయ్యాలు వెళ్లగొడతామంటుంటారు ❑ మోసగించే 'లైవ్ ప్రోగ్రాములు' ❑ 'దేవుడు ఇప్పుడే మాట్లాడాడు, కన్పడ్డాడు' అంటూ మోసగిస్తారు. *వీటికి జవాబులు బైబిల్లోగల లేఖనాలనుబట్టి మీకు తెలిసినా పంపొచ్చు!*

# చాకిరేవు

-ఎడిటర్

## సంఘాలలో బోధకుల - విశ్వాసుల పాత్ర ....

# బైబిలును ఎరుగుటయే

★ దేవుడు నాపక్షమునను న్నాడని నాకు తెలియును. దేవుని బట్టి నేను ఆయన వాక్యమును

ప్రియులారా ! మేము తెలియజేయు ప్రతి అంశము సత్య దూరము కాదు. కొన్నిచోట్ల కొంతమంది మాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలుస్తోంది. అటువంటి వారెవరైనా నేరుగా మమ్మల్ని సంప్రదించి వారి అభిప్రాయాలను తెలియజేయవచ్చు. లేక ఉత్త రాల ద్వారానైనా తెలియజేయవచ్చు. అలా మాకు వచ్చిన వాటిలోని భావాన్ని ప్రచురిస్తాం. తగిన విధంగా మా స్పందన తెలియజేస్తాం. బైబిలునందున్న లేఖనాలు ఏ ఒక్కరి సొత్తోకాదు. అవి విశ్వజనీనమైనవని మనం గుర్తెరగాలి. అపుడే మనం లేఖనాలకు పరిపూర్ణ న్యాయం చేయగలుగుతాం. గుత్తాధిపత్యం చెలాయించు టకు బైబిలు మన తండ్రుల తాతల జ్ఞానం కాదు. దేవుని దివ్య జ్ఞానం. దేవునిని మానవులెరుగుటకును, ఎరిగి మహిమ పరచుటకును , జీవనయాత్ర భూమిపై ముగిసిన క్షణమే ఆయన చెంతకు చేరుటకు మార్గదర్శి బైబిలు. అందువల్ల బైబిలు చదువునపుడును, ఆచరించునపుడును బహుజాగ్రత్త కలిగియుండుట ఆవశ్యకం. లేఖనాలను పరిశోధించాలి. మనం తెలుసుకోవాలను కుంటున్న అంశాన్ని గూర్చి బైబిలునందు ఎక్కడెక్కడ ఉన్నవో వెతకాలి. దానికి ఓపిక కావాలి. ఓపిక లేనివారే తమకున్న మిడిమిడి జ్ఞానం వల్ల లేఖనాలను అపార్ధము చేస్తుంటారని పండితుల అభిప్రాయం. అట్టివారు ఏదో ఒక లైను చదివి అదే దేవుని ఉద్దేశమని భావించి భోదించేస్తుంటారు. వారివల్లే అనవసర వాదోపవాదాలు వస్తుంటాయని విజ్ఞుల అభిప్రాయం. అటువంటి వారు వారి బోధనలతో విశ్వాసులను కలవరపరుస్తుంటారు. వారు చెప్పినదాంట్లో సత్యమెంతో పరీక్షిద్దాం రమ్మంటే మాత్రం వెనుకంజ వేస్తుంటారు. ప్రభుని రాకడలో మా సంఘమే ఎత్తబడుతుంది అనే గంభీరోపన్యాసాల్లో వీరు ముందుంటారు. లేఖనాలను పరిశోధించి సంపూర్ణంగా సత్యాన్ని తెలుసుకునే మనస్సు వీరికి ఉండదు. లేఖనాలను పరిశోదిద్దామంటే వారికెందుకు భయం ? ఆలోచించండి! ఎందుకంటే లేఖనాలపై వాళ్ళకు పట్టుండదని మనకు ఇట్టే తెలిసిపోతుంది కాబట్టి. అటువంటి బోధకులున్న ఏ సంఘమైనా క్రీస్తును వాడుకొనేది తమ బ్రతుకు తెరువుకు మాత్రమే. యేసుక్రీస్తు ప్రభువు బ్రతకడానికి వాడుకొనుటకు మాత్రమే ఉపయోగపడతారా ? లేక లేకనాలయందు స్పష్టంగా కన్పిస్తున్న ఆయన తన్నెరిగిన వారందరికి నిత్యజీవమిచ్చి పరలోకం చేర్చేందుకు ఉపయోగపడతారో విశ్వాసులు ఇప్పటికైనా ఆలోచించాలి. లేఖనాలలో ఉన్నట్లు మనం కడుపుకే దాసులం కాకూడదు. దేవునిని లేఖనాల ద్వారా అనేకులకు ప్రకటిస్తే మన బ్రతుకుకు అవసరమైన ఈ జీవన సంబంధ విషయాలు నెరవేర్చుట ఆయనకు తగును. దేవునికి అన్నీ సాధ్యమే. మనల్ని, మన కుటుంబాల్ని అనేక రకాల ఉద్యోగ, వ్యాపార , వృత్తుల ద్వారా పోషింపజేయుటకు ఆయన సమర్ధుడు. సంఘాలలో బోధకులన్నవారికే జీవన విషయంలో అభద్రత చోటుచేసుకుంటే ఇక విశ్వాసుల పరిస్థితేంటి? గలిబిలికి లోనుకారా! కాపరే అనేక విధాలుగా సంఘస్థుల యొద్దకు , లోకంలో గల క్రైస్తవ ధనవంతుల ఇండ్ల యొద్దకు తిరుగుతూ బ్రతుకుట అలవాటు చేసుకుంటే ఎలా? అని అనేకమంది విశ్వాసులు నేడు బాహాటంగానే విమర్శిస్తూ ప్రశ్నిస్తున్నారు. కొందరు విశ్వాసులైతే మా కాపరి ఆదివారం తప్ప మరేరోజు మాకు కనబడదని చెప్తుంటారు. ప్రక్క ఊర్లలో ఉన్న క్రైస్తవ, క్రైస్తవేతర ధనవంతుల, రాజకీయనాయకుల ఇండ్లకే తిరుగుతుంటాడని సాక్ష్యమిస్తున్నారు. ఆలాంటి కాపర్లు ప్రభువన్నట్లు జీతగాళ్ళేసుమా ! తోడేళ్ళు రాగానే విడిచి పారిపోయే స్వభావం గల వాళ్ళేయని మనం సుళువుగా గ్రహించవచ్చు. వీరెంత సేపూ క్రీస్తుపేరు చెప్పి ఆస్తులు కూర్చుకొనుటకే బహు ప్రయాసపడతారు. మహాభక్తులుగా తమ నటనా చాతుర్యంతో అనేకుల్ని మెప్పిస్తుంటారు. ఎవరైనా తమకున్న శ్రమలు వీరికి చెబితే ప్రార్ధన చెయ్యమంటారు. మేము మీకోసం చేస్తామని చెప్తుంటారు. ఇదేం చోద్యమోగాని వీరికి అట్టి శ్రమలొస్తే ప్రార్థనయందు నమ్మికయుంచక, వాక్యమందు ఆదరణ పొందలేక ధనవంతుల ఇండ్ల యొద్దకు తెల్లవారగానే పరుగు తీస్తారట. దైవ ప్రేమ గల అమాయక ధనవంతుని తమ మాటల గారడీతో బురుడికొట్టించి తమ పబ్బం గడుపుకుంటారని బహిరంగగానే చర్చలు జరుగుతున్నాయి. విశ్వాసులకో నీతి, వీరికో నీతి అన్న చందాన అట్టి వారి జీవితాలుంటుంటాయి. ప్రియ పాఠకులూ.... ఒకవేళ మీ కాపరిలో ఇటువంటి లక్షణాలున్నాయేమో సరిచూసుకోండి. ఉంటే సంఘాన్ని బలపరచుటకు, సంఘానికి మేలుకలుగుటకు వారిని సరిచేయండి.

# యేసు పిలుచుచున్నాడు

యేసు - మారు మనస్సు పొందుటకై నేను పాపులను పిలువవచ్చితిని - లూకా 5 : 32



ప్రభువైన యేసు తండ్రి అనుగ్రహించిన మాటలను మనుష్యుల కిచ్చుటకు పరమునుండి బయలుదేరి వచ్చెను. ఆ మాటలను మనము అంగీకరించవలెనని ఆయన కోరుచున్నారు. ప్రభువిచ్చు ఆహ్వానమును అంగీకరించుట ద్వారా మనము దేవుని రాజ్య సంబంధులము కాగలము. అయితే ఆయన యొద్ద నుండి వచ్చుచున్న ఆహ్వానమును మీలో ఎందరు అంగీకరించుచున్నారు?

ఒక దినమున యేసు సుంకరులతోను, తనను వెంబడించు ప్రజలతోను కలిసి **మత్తయి** అను పేరుగల సుంకము (పన్ను) వసూలు చేయు వాని యింట భోజనము చేయుచుండగా పరిసయ్యులును వారి శాస్త్రులును అది చూచి సుంకరులతో, పాపులతోను మీరేల తిని త్రాగుచున్నారని యేసు శిష్యులపై సణిగిరి. యేసు ఆ మాటవిని మారు మనస్సు పొందుటకై నేను పాపులను పిలువవచ్చితిని గాని నీతిమంతులను పిలువరాలేదని వారితో చెప్పెను. యేసు వైపు చూచి ఆయన యందు విశ్వాసముంచు ప్రతి వాడు నిత్యజీవము పొందుట దేవుని చిత్తమై యుండెను. అయితే పరిసయ్యులలోని శాస్త్రులు కేవలం అక్షరరూపమై ఉన్న ఆజ్ఞలను, కట్టడలను, విధులను మాత్రమే బాగుగా ఎరిగినవారు. వారు దేవుని యెడల చూపిన భయభక్తులు మానవ విధులను బట్టి వారు నేర్చుకొనినవి. ఆయన జరిగించు రక్షణ కార్యమును యూదయ మత నాయకులు లేక వారి శాస్త్రులు ఎంత మాత్రము తెలుసుకొనలేదు. కారణం వారి కలిగియున్నది శాస్త్రజ్ఞానమే గాని ఆత్మ జ్ఞానము కాదు. దేవుని చిత్తానుసారమైన జ్ఞానము మనమిక్కడ వారిలో చూడము. వేదాంతవిద్యయను పేరున నేటి దినములలో పుస్తకములను మాత్రమే పఠించు వారు ఆత్మ చెప్పుచున్న సంగతులను కూడా గ్రహించ గలుగుచున్నారా? గ్రహించండి. ఎందుకనగా అక్షరము చంపును ఆత్మయే జీవింపజేయుచున్నది. పొరబడకండి, శాస్త్రములయందు ప్రవీణులగుట మంచిదే. అయితే దైవ లేఖనం దైవాత్మ చేతనే వివేచించగలమని మరువకండి. జాగ్రత్త సుమా! అపోల్లో అను పేరుగల విద్వాంసుడు కూడా లేఖనముయందు ప్రావీణ్యత కలిగి దేవుని గూర్చి ధైర్యముగా బోధించగలవాడైనప్పటికి అతి సామాన్యులైన ప్రిస్కిల్ల, అకులయను వారిచేత దేవుని మార్గమును మరి విశదముగా తెలుసుకొనిన తర్వాత మాత్రమే అతడు 'కృప'చేత విశ్వసించిన వారికి చాలా సహాయము చేసెనను సంగతి జ్ఞాపకము చేసుకొనండి.

దేవుని అనుగ్రహము మనలను మారు మనస్సు పొందుటకు ప్రేరేపించుచున్నది ఎందుకనగా ఎవరును నశింపక అంతటను అందరును మారు మనస్సు పొంది దేవుడు అనుగ్రహించు మహిమను పొందవలెనని ఆయన మనుష్యులకు ఆజ్ఞాపించు చున్నాడు. ఎందుకనగా మరణము నొందువాడు మరణము నొందుటను బట్టి ప్రభువు సంతోషించు వాడు కాడు. దుష్టులు మరణము నొందుట చేత నాకేమాత్రమైన సంతోషము కలుగునా? వారు తమ ప్రవర్తన దిద్దుకొని బ్రదుకుటయే నాకు సంతోషము అని చెప్పుచున్నాడు. ఇంకనూ ప్రభువు మన యెడల తన ప్రేమను వెల్లడి పరుచుచున్నాడు. ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను. మరియు **- మన యతిక్రమక్రియలను బట్టి అతడు గాయపరచబడెను. మన దోషములను బట్టి నలుగగొట్టబడెను. మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను - యెషయా 53 : 5**

ఈమాటలు మీతో పంచుకుంటున్న నేను కూడా ఒక్కప్పుడు రక్షణ పొందని పాపినే. అబద్ధములు, రహస్య పాపములు, హృదయమందును, ప్రవర్తన యందును యదార్థత లేక పాపము నందు పట్టబడిన స్థితిలో నుండగా ప్రభువు నొద్దకు వచ్చి నా పాపముల కొరకై పశ్చత్తాపపడి మారు మనస్సు పొందితిని. అటుపిమ్మట ప్రభువిచ్చు సమాధానము, రక్షణ ఆనందమును నాకు దొరికెను. దేవుని వాక్యము ఇలాగు చెప్పుచున్నది గదా!


**దుష్టుడు తాను చేయుచూ వచ్చిన దుష్టత్వమునుండి మరలి నీతి న్యాయములను జరిగించిన యెడల తన ప్రాణము రక్షించుకొనును. అతడు ఆలోచించుకొని తాను చేయుచూ వచ్చిన అతిక్రమ క్రియలన్నిటిని చేయక మానెను గనుక అతడు మరణము నొందక అవశ్యముగా బ్రదుకును. - యెహెజ్కేలు 18 : 27-28**

**అతడు చేసిన అపరాధములలో ఒకటియు జ్ఞాపకమునకు రాదు, అతని నీతిని బట్టి అతడు బ్రదుకును. - యెహెజ్కేలు 18 : 22**

యేసు పాపులను ప్రేమించెనని మనకర్థమగు చున్నది. నిన్ను, నన్ను మనలో ప్రతి పాపిని యేసు ప్రేమించెను. నశించు పాపులను రక్షించుటకు వెదుకుచున్న యేసు ఆ దినమున సుంకపు మెట్టునొద్ద కూర్చుండియున్న మత్తయి అను ఒక మనుష్యుని చూచి నన్ను వెంబడించుమని పిలిచెను. ఆ పిలుపునందుకొని సమస్తమును విడిచిపెట్టి యేసును వెంబడించెను. నేడు మనము చదువుచున్న కొత్త నిబంధన గ్రంథమందలి నాలుగు సువార్తలలో మొదటిదైన సువార్త మత్తయి పేరిట కలదు. అటువంటి ధన్యత ప్రభువు ద్వారా అతడు సంపాదించుకొనెను. నీవును ఈ దినమున నీ హృదయ ద్వారము నొద్ద నిలుచుయుండి ఈ పత్రిక ద్వారా పిలుచున్న వాక్యమైయున్న దేవుని స్వరమును గుర్తించి ఆసక్తితో మారుమనస్సు పొందుము. ప్రభువు ఇచ్చు ధన్యతను సంపాదించుకొనుము.

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును




※ నీలి తిమింగలం బొడ్డు వ్యాసం దాదాపు 8 అంగుళాలు ఉంటుంది.

※ కంప్యూటరైజ్డ్ ట్రాఫిక్ సిగ్నల్‌ను మొట్టమొదట అమలు చేసిన నగరం టొరంటో. ఇది కెనడాలో ఉంది.

※ మొదటి ఎలిజబెత్ రాణి మరణించేనాటికి ఆమెకు 3000 గౌన్లు ఉండేవట.

※ సింగపూర్ లో చూయింగ్ గమ్ అమ్మటం, కొనటం, రెండూ చట్టవిరుద్ధమే.



※ బెల్జియంలో సంవత్సరానికి 1,72,000 టన్నుల చాక్లెట్స్ ఉత్పత్తి అవుతున్నాయి.


※ మనిషి శరీరంలో ఉండే కొవ్వుతో ఏడు సబ్బుల్ని తయారుచేయవచ్చు.


※ ఒక పౌండ్ చక్కెరను శుద్ధి చేయడానికి ఒక టన్ను నీళ్లను ఉపయోగిస్తారు.

※ కుందేలు గురించి చెప్పేటప్పుడు హేర్స్/రాబిట్ ఈ రెండిట్లో ఏదో ఒక పేరు చెప్తారు సాధారణంగా. కానీ ఆ రెండూ వేర్వేరు జాతులు. రాబిట్ జాతి కుందేళ్లకు పుట్టుకతో చూపు ఉండదు. హేర్స్ జాతి కుందేళ్లు పుట్టిన క్షణం నుంచే ప్రపంచాన్ని చూడగలవు.

※ జపాన్‌లో పుచ్చకాయ ధర వంద డాలర్లు ఉంటుంది. అంటే మన కరెన్సీతో పోల్చితే అది నాలుగు వేలు పలుకుతుంది.

※ ఎలుకలు వాంతి చేసుకోలేవు. అందుకే ఎలుకల మందు వాటిపై బాగా పనిచేస్తుంది.






※ అమెరికాలో 2-8 సంవత్సరాల వయసున్న పిల్లలు ఒకరోజులో 28 నిమిషాలు బొమ్మలకు రంగులు వేయటంలో గడుపుతున్నారట.



※ సునామీ సమయంలో అలలు ప్రయాణించే వేగం జెట్‌విమాన వేగంతో సమానంగా ఉంటుంది.



బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్భోధకులకు చెక్ పెట్టే....?!

# 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# దప్పిక

దప్పిగొన్నట్లు బైబిలో కొన్ని చోట్ల చదువుతుంటాం. ఎలా దప్పితీర్చుకొన్నదీ చదువగలం. ఆయా విషయాల్లో కొన్నిటిని చదువుతూ గ్రహించుకుందాం!

**సమ్సోను దప్పిక :** న్యాయాధిపతులు గ్రంథంలో సమ్సోనును గూర్చి వ్రాయబడిందాన్ని చూద్దాం..... గాడిదె దవడ యెముకతో సమ్సోను వెయ్యిమందిని చంపిన తర్వాత దప్పిగొన్నట్లు ఉంది. అతడు యుద్ధంలో అలసినవాడై మిక్కిలి దప్పిగొని యెహోవాకు ప్రార్థించాడు. మొఱ్ఱపెట్టాడు.

**★ యెహోవాకు మొఱ్ఱపెట్టి - నీవు 'నీసేవకుని' చేతి వలన ఈ గొప్ప రక్షణను దయచేసిన తరువాత నేనిప్పుడు దప్పిచేతను చచ్చి, సున్నతి పొందనివారి చేతిలోకి పడవలెనా? అని వేడుకొనగా దేవుడు లేహీలోనున్న ఒక గోతిని చీల్చెను, దాని నుండి నీళ్లు బయలుదేరెను. అతడు త్రాగిన తరువాత ప్రాణము తెప్పరిల్లి బ్రతికెను.**

పై వాక్యభావం మనం గ్రహిస్తే... ప్రభువైన యేసు సిలువపై జరిగించిన కార్యంలో కొంత గుర్తురాకమానదు. దాని గురించీ చూద్దాం. ముందుగా సమ్సోను మొఱ్ఱ గ్రహించుకుందాం. సమ్సోనుకు విజయాన్ని దేవుడే ఇచ్చాడని గ్రహించాడు. తద్వారా రక్షణలోకి వెళ్లాడు. శత్రువుల చేతిలో చావలేదు. అంతగా కాచి కాపాడిన దేవుడు దప్పిచే చంపుతాడని ఎలా భావించుంటాడు. దానిక్కారణం అవిశ్వాసమేగా! దేవుని తరపున పోరాడువారికి విశ్వాసమే ఆయుధం. అదెన్నటికీ మరువరాదు. బండను చీల్చి లక్షలాది ఇశ్రాయేలీయులకు నీరిచ్చినట్లు సమ్సోనుకు తెలియదంటే నమ్మలేం. ఎందుకంటే ఇశ్రాయేలీయుల తల్లిదండ్రులు వారి బిడ్డలకు చినాటి నుండే దేవుని ఆజ్ఞలను నేర్పుతూ పెంచాలని దేవుడు కట్టడ విధించారు. సమ్సోను తల్లిదండ్రులు భక్తి పరులే. కాబట్టే సమ్సోనును దేవుడు వారికి న్యాయాధిపతిగా నియమించారు. సమ్సోను తర్వాత మాట.... సున్నతి పొందని వారి చేతిలో పడవలెనా? అంత గొప్ప జయాన్నిచ్చిన దేవుడు చంపి, చచ్చిన తర్వాత అలా చేస్తాడన్న ఆలోచనే దేవుని పిల్లలమైన మనకెవరికీ రానేకూడదు. ఆ ఆలోచన సమ్సోను కొచ్చింది. కానీ సమ్సోను వేడుకొన్నట్లు తర్వాత వ్రాయబడిందాన్ని బట్టి దేవుడు నీళ్లిచ్చి బ్రతికించారు. మనమెట్టి బాధల్లోనున్నా, కొన్ని సమయాల్లో అవిశ్వాసం మనల్ని అధిగమించినా.... 'దేవుని వేడుకొంటే' ఆ వేడుకను ఆమోదించే ప్రేమామయుడే దేవుడని ఎరుగట మనకెంతో మేలుచేస్తుంది. ఇక సిలువపై మన 'ప్రభువైన యేసుక్రీస్తు' జరిగించిన విధానం చూద్దాం.

***యేసుదప్పిక :*** జీవజలములనిస్తానన్న యేసుకే దప్పికంటే నమశక్యంగాదు. కానీ అది నిజం! ఆయన సిలువపై పలికినట్లు దప్పిగొనుచున్నానని వ్రాయబడిందాన్నే అనేకులు చదువుతూ బోధిస్తున్నారే గాని అంతకు ముందున్న వచనం చదివి గ్రహించినవారు తక్కువనిపిస్తుంది. 'లేఖనం నెరవేరునట్లు' అని వ్రాయబడిందాన్ని గూర్చి ఆలోచించి బోధించువారే క్రమంలో బోధించు బోధకులు. యేసు అట్టి స్థితిలోనూ లేఖనం నెరవేర్చుటకే ఇష్టపడ్డారు. అది మనకు మాదిరి. మనకు ఎదురయ్యే శ్రమల్లో చింతించకుండా చింతయావత్తు ఆయనపై వేయాలి. మనయందు ఆయనకున్న ప్రణాళికలే నెరవేరాలని అట్టి స్థితిలో మనమాలోచించగలగాలి. అట్టి వారియందే దేవుడు తన్నుతాను మహిమపరచుకోగలరు. సమ్సోనుకు యేసుకి ఎంత తేడా? ఇద్దరూ శరీరధారులే. దేవునిచే ఏర్పాటు చేయబడిన దేవుని సేవకులే! యేసు నిరంతరం దేవుని చిత్తం తనయందు నెరవేరాలని పరితపించిన వారుగా కన్పడ్తారు లేఖనాల్లో. ఇది మనకే కాదు గాని సర్వలోకులకన్నులకు సంభ్రమాశ్చార్యాలను కల్గించు సంగతి! ఆలోచించి గ్రహించగలవారికి. ఏమంటారు?

-వైకెయార్

# ' యేసుక్రీస్తు ఫోటో '

## ఇంట్లో ఉండొచ్చా? ఉండకూడదా?

వాక్యము దేవుడు అని ఘంటాపథంగా చెబుతున్న 'క్రైస్తవనాడు' పేపర్లో యేసుక్రీస్తు ఫోటో ఎందుకు వేస్తున్నారు? ఈ ప్రశ్న ఎస్ఎమ్మెస్‌గానూ మాకొచ్చింది. ఇదే అనుమానం ఏనాటినుంచో అనేక క్రైస్తవుల్లోనూ నానుతుంది. అది కూడా మా దృష్టికి ఎప్పుడో వచ్చింది. తగిన సమయమందు వివరించాలని మేం భావించాం. ఆ సమయం ఆసన్నమైంది. ఈ విషయంలో ఉన్న సందేహాలను పటాపంచలు గావిస్తూ వైకెయార్ వివరణ లేఖనానుసారంగా.... త్వరలో !

**చదవండి! లేఖనాల్లో బలపడండి!!**
**అందరికీ తెలియజేయండి !!!**

# అవునా? కాదా?

**సహోదరుని ప్రేమించాలన్న వాక్యాన్ని చదువుతారు, వింటారు కాని ప్రేమించరు. కష్టాలలో సహాయము చేయరు. పైగా సహోదరుని ప్రేమించనివాడు దేవునిబిడ్డ కాదు మురికి గుడ్డ అని వేషధారి ప్రసంగాలు చేస్తుంటారు. ఆ ప్రసంగాలు రాజకీయ నాయకుని ప్రసంగాల్లా ఉంటాయి. తమతో సమానమైన లేదా తమకంటే హెచ్చుగా నున్నవారినే గౌరవిస్తారు. పేద విశ్వాసిని, పేద సేవకులను గౌరవించరు. పేరు ప్రఖ్యాతులున్న వారి ఫంక్షన్‌లకే వెళతారు. సామాన్యుల దగ్గరకు వెళ్లరు. బాగా కానుకలు ఇచ్చిన వారి వద్దకే తప్ప సామాన్యుల గృహాలు దర్శించరు. ప్రభువు నేర్పిన ప్రేమ ఇదేనా? లోకములో ఉన్నంత మాత్రాన హెచ్చు తగ్గులు మనమూ పాటించాలా?**



డి. సోలోమోన్ రాజు
విశాఖ

# కరెంటు అవసరమే లేని శీతల సంచీ!!

ఉష్ణోగ్రత అధికంగా ఉండే సమయంలో నాలుగైదు రోజులపాటు ఎక్కడికైనా ప్రయాణాలు చేసేటప్పుడు తీసుకెళ్లే ఆహారపదార్థాలు పాడై పోకుండా చల్లగా... తాజాగా ఉంచే సరికొత్త 'శీతల సంచీ' (కూలర్ బ్యాగు)ని పరిశోధకులు తయారుచేసారు. దీనిని సూపర్ కూలర్ బ్యాగ్‌గా వారు పేర్కొన్నారు. విద్యుత్ తదితరాల సాయంతో నిమిత్తం లేకుండానే పదార్థాలను చల్లగా ఉంచే ప్రత్యేక లక్షణం ఈ బ్యాగు సొంతమని తయారీదాలులు వెల్లడించారు. మౌలికంగా ఈ సంచీ తయారీ పూర్తయిందని... వినియోగదాలులకు త్వరలోనే చేరనుందనీ... మరికొన్ని మార్పుచేర్పుల అనంతరం మార్కెట్లోకి వస్తుందని తెలిపారు. మన్నిక విషయంలో అనుమానాలూ అవసరం లేదు.. ఉష్ణోగ్రతలను నిర్దేశిత ప్రమాణాల మేరకు నియంత్రణలో ఉంచడంలోనూ ఈ బ్యాగు సమర్థంగా పనిచేస్తుందని వివరించారు.

# యేసు చేసిన, చేయమన్న పరిచర్యలంటే ఇవేనా...?

**❑ ఆనాథాశ్రమాల పేరిట విలాసాలు వెలగబెడుతున్న మిషనరీలు! ❑ విధవరాండ్ల పెన్షన్ల పేరిట దండుకుంటున్న వారు! ❑ నూనె అమ్ముతారు కొందరు! ❑ రుమాళ్లు అమ్ముతారు మరికొందరు! ❑ స్వస్థత నేనే ఇస్తానంటాడొకడు! ❑ మా దగ్గరకు రండి మీ దు:ఖదినములు సమాప్తమంటాడింకొకడు! ❑ బీదవాడు మా దగ్గరకొచ్చి ప్రార్థించి బాగుపడ్డాడంటాడొకడు! ❑ ప్రోగ్రాం స్పాన్సర్ చేసి బాగుపడ్డారని.. ఇలా ఎన్నో దిక్కుమాలిన ఉదాహరణలు చెప్తాడొకడు! ❑ చేతి కర్రలు వదిలించి నడిపించి చూపుతూ బాగుపడ్డాడని చెప్తాడు మరొకడు! ఇలా ఎన్నో రకాలుగా ప్రకటించుకుంటారు, స్వస్థత లేక బాగుపడిన వారి అడ్రసు మాత్రం చెప్పరు.**

*రాబోవు క్రైస్తవనాడుల్లో పై వాటికి సంబంధించిన వివరణలు వరుసగా వస్తాయి. చదవండి! అలాంటి వారిని నిలబెట్టి ప్రశ్నించి, సరిచేయండి!!*
*మీ దృష్టిలోనూ ఇప్పటికే ఎవరైనా అలాంటివారు ఉంటే మాకు వెంటనే తెలియజేయండి.* - ఎడిటర్

క్రైస్తవులకు, సీనియర్ సిటిజన్స్‌కు రుణములపై ప్రత్యేక రాయితీ!

AMRUTHA VARSHINI

**అమృత వర్షిణి మ్యాక్స్ లిమిటెడ్**

**సేవింగ్స్ & క్రెడిట్ సొసైటీ**

**మరిన్ని వివరములకు సంప్రదించండి.**
**ఫోన్ : 0891-6002999**



డైరెక్టర్
సిహెచ్. ప్రభాకర్

**అమృతవర్షిణి**

**మ్యూచువల్లీ ఎయిడెడ్ కో - ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్**

రిజిష్టర్డ్ నెం. AMC/VSP/DCO 2012/3008 ఫోన్ : 0891-6002999

☛ మెంబర్లుగా చేర్చుకోబడును.
☛ డిపాజిట్లు స్వీకరించబడును.
☛ డిపాజిట్లపై నెలసరి ఆదాయం/
☛ పెన్షన్ పొందవచ్చును.
☛ డిపాజిట్లపై, భూములపై, బంగారు ఆభరణములపై రుణాలు ఇవ్వబడును.

| కాలం | వడ్డీ (%) |
| --- | --- |
| 12 నెలలు | 12 % |
| 24 నెలలు | 13 % |
| 36 నెలలు | 13.5 % |
| 48 నెలలు | 14 % |
| 60 నెలలు | 15 % |

ఆఫీస్ : డోర్ నెం. 47-9-34, ELR విజన్ ప్లాట్ నెం. 102, మొదటి అంతస్తు, ద్వారకానగర్ 3వ లైను, విశాఖపట్నం - 530 016.




**టిప్స్**

- నెయ్యిని కాచేటప్పుడు ఓ తమలపాకును కూడా వేసి.. తర్వాత తీసేయాలి. ఇలా చేస్తే ఘుమఘులాడ్డంతో పాటు చాలా కాలం తాజాగా కూడా ఉంటుంది.
- బెండకాయ తొడిమలను పారేయకుండా, అట్లు వేసేటప్పుడు వాటిని వేసి రుబ్బితే చాలా మృదువుగా వస్తాయి.

# సృష్టికర్త..



కొమ్మలనడుమ-రెమ్మలమీద-కోయిలమ్మ నడిగా!
ఎవరిచ్చారమ్మ-నీకు- ఈ - సుస్వరగళం?
నిన్ను - నన్ను - సృజించిన - సర్వాధికారి - సత్యదేవుడు - యెహోవ సుమ్మా.

హరిణమునడిగా - హంసనడిగా!
ఎవరిచ్చారమ్మ మీకు - కనులకింపైన ఈ సొగసు?
నిన్ను - నన్ను - సృజియించిన - అపురూప శిల్పి - అతిసుందరుడు యెహోవా సుమ్మా.

విరజాజులనడిగా - సిరిమల్లియనడిగా!
ఎక్కడివమ్మ - ఆ సుపరిమళాలు మీకు?
నిన్ను - నన్ను - సృజియించిన - కర్పూరజటామాంసి - సృష్టిదాత -
కరుణారస - వాత్సల్యుడు యెహోవా సుమ్మా.

చుక్కలనడిగా - చుక్కలనడుమ - ఆ చంద్రుని అడిగా!
ఎవరునింపారమ్మ - ఆ జిలుగు వెలుగులతో మిమ్ము?
నిన్ను - నన్ను సృజియించిన - అపరతేజోమయుడు - నీతి భాస్కరుడు - యెహోవా సుమ్మా.

ఇంద్రధనస్సునడిగా - సంధ్యాసమయాన్ని అడిగా!
ఎక్కడివమ్మ - ఆ రంగు రంగుల రమ్యాలు మీకు?
నిన్ను - నన్ను - సృజియించిన ధవళవర్ణుడు - రత్న వర్ణుడు- యెహోవా సుమ్మా.

గూటిలోన గువ్వనడిగా - గూడబాతు నడిగా!
ఎవరు నేర్పారమ్మ మీకు - ఆ బుడిబుడి వడివడి నడకలు?
నిన్ను - నన్ను సృజియించిన - నింగినున్న నిత్యనివాసి యెహోవా సుమ్మా

**సహోదరి వివేకవతి. జో**
విజయనగరం

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు | అది స్వర్గం - ఇది నరకం

అది ధగద్ధగాయమానంగా వెలుగులు విరజిమ్ముతున్న స్వర్ణ సిహాసనం. అధిష్ఠించినవాడు ఎవ్వనిచేజనించు జగెమెవ్వని లోపల నుండు లీనమై, స్వరము తానే అయిన వాడెవ్వడో ఆ సర్వసృష్టికర్త. తీర్పుతీర్చడానికి దర్బారులో సర్వసన్నద్ధంగా ఉన్నాడు. మొదట చుట్టూరా ఉన్న ప్రజలను ఇరుపక్షాలుగా వేరుచేసాడు. కుడి ఎడమలకు విడదీశాడు. గంభీర కంఠస్వరం దశదిశల మ్రోగింది. కుడివైపు వారినుద్దేశించి అన్నాడు. "నా తండ్రి ఆశీస్సులకు అర్హులైన మిత్రులారా, రండి మీ కొరకు ఏర్పాటైన స్వర్గలోకంలో ప్రవేశించండి. ఎందుకంటే, నేను ఆకలిగొన్నప్పుడు మీరు భోజనం పెట్టారు. దాహానికి నీరిచ్చి సేదతీర్చారు. పరదేశినై వస్తే పంచనజేర్చి ఆతిధ్యమిచ్చారు. వస్త్రదానం చేసి వనరులు సమకూర్చారు. అనారోగ్యంలోనన్నాదుకొన్నారు. అపనిందపాలై చెరసాలలో శిక్షననుభవిస్తుంటే పరామర్శగా నన్ను పలకరించారు.

ఆశ్చర్యంతో అప్పుడు వారన్నారు "ప్రభూ, మేమా! మీకు అన్ని సేవలు చేశామా? అదెప్పుడు? మీకు అన్ని కష్టాలొచ్చాయా? మాకు తెలియనే తెలియదే? మీరు కష్టాలపాలు ఎందుకయ్యారు. మీకిన్ని సేవలు చేసే భాగ్యం మాకు కలిగిందా"? అందుకాయన మందహాసం చేస్తూ "దీనస్థితిలో ఉన్న నా పేద సోహోదరులు మీరు చేసిన ప్రతి సత్కార్యం నాకు చేసినట్టే" అని ఎడమవైపు ఉన్న వారితో ఇలా అన్నాడు. "వెళ్లండి దుష్టుని దూతల కోసం సిద్ధం చేసిన అగ్నిజ్వాలలో అనవరతం శ్రమననుభవించండి. నా కుడివైపు నున్నవారు చేసిన ఏ ఒక్క సత్కార్యం మీరు నాకు చేయ్యలేదు". వారప్పుడు భయక్రాంతులై "ప్రభూ, మీరేమిటి! మీకు దుస్థితేమిటి! మీకు సాయం చేయకపోవడమేమిటి!" అన్నారు. దానికాయన జవాబు : హీనస్థితిలోనున్న నిరుపేద వారికి మీరు ఏ సాయమూ చేయకపోవడం నాకు చెయ్యకపోవడమే. పాపం వారు విక్షపాలయ్యారు. మంచివారు ఆనందమయ అనంత జీవితంలోకి అడుగుపెట్టారు. ఏది స్వర్గమో ఏది నరకమో మీకీ పాటికి తెలిసి పోయి వుంటుంది.

ఉత్కంఠ భరితమైన ఈ ఉదంతం బైబిలులో భాగమైన "కొత్త నిబంధన" గ్రంథంలో ఉటంకించబడింది. ఆ రాజు రారాజైన దేవుడు. ఇరుపక్షాలవారు మానవులు. నిరురూపమైన ఇలాంటి విషయాలు కోకొల్లలుగా చెప్పాడు క్రీస్తుయేసు. అంతేకాదు ఆయన ఏది చెప్పినా ప్రతికాత్మకంగా చెప్పాడు. మంచిమాటలు చెప్పినందుకు చెడ్డవారికి కోసం వచ్చి ఆయనను సిలువ వేసి చంపారు. చంపుతున్న వారిని "వారేమి చేయుచున్నారో వారికి తెలియదు గనుక వారిని క్షమించు" మని దేవుడిని ప్రార్థించాడు. ఆయన జీవిత చరిత్ర, చేసిన ప్రబోధాలు, వాటి వ్యాఖ్యానాలు, అదే క్రొత్త నిబంధన గ్రంథంలో వున్నాయి. అది 564 పుటలు గల పుస్తకం, పోస్టుకార్డు వ్రాస్తేచాలు. మీ చిరునామాకు ఉచితంగా పంపిస్తాం.

**నిరీక్షణ**

*ఇదీ అడ్రసు*
*పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,*
*విశాఖపట్నం-13.*

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## జూలై...నాడు! History...'JULY'!

❖ క్రీ.శ. 1896లో ఐక్యరాజ్య సమితి మొదటి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వేలీ జన్మించాడు.
❖ క్రీ.శ. 1945 ప్రపంచములో తొలి అణుపరీక్ష (ట్రినిటీ టెస్ట్) అమెరికాలోని న్యూమెక్సికో రాష్ట్రంలోని అలమొగార్డో వద్ద జరిగింది.
❖ క్రీ.శ. 1994లో షూమేకర్ లెవీ 9 తోకచుక్క బుధగ్రహాన్ని ఢీకొంది.
**జూలై 16**

❖ క్రీ.శ. 1948లో ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్., సహా అన్ని ప్రభుత్వ రంగ సర్వీసుల్లో చేరేందుకు మహిళలూ అర్హులేనని ప్రభుత్వం ప్రకటించింది.
**జూలై 17**

❖ క్రీ.శ. 1930లో ఫుట్‌బాల్ తొలి వరల్డ్‌కప్ పోటీలు ప్రారంభం.
❖ క్రీ.శ. 1947లో బ్రిటన్ పార్లమెంటు రూపొందించిన 'ఇండియన్ ఫ్రీడం యాక్ట్, 1947' చట్టానికి నాలుగో జార్జ్ రాచముద్ర వేశారు.
**జూలై 17**

❖ క్రీ.శ. 1904లో మిస్సోర్ (అమెరికా)లో జరిగిన 'లౌసియానా పర్చేజ్ ఎగ్జిబిషన్'లో ఐస్‌క్రీం కోన్‌లను తొలిసారి విక్రయించారు.
**జూలై 22**

❖ క్రీ.శ. 1991లో ఆర్థిక సంస్కరణలకు తెరతీస్తూ భారత ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రకటించింది.
**జూలై 24**


❖ క్రీ.శ. 1984లో రష్యన్ వ్యోమగామి స్వెత్లానా సవిత్స్కాయ స్పేస్‌వాక్ చేసిన మొదటి మహిళగా చరిత్రకెక్కింది.
**జూలై 25**

❖ క్రీ.శ. 2006లో భారత్, అమెరికా మధ్య అణుసహకారానికి సంబంధించి రూపొందించిన 'ఇండో-యూఎస్ న్యూక్లియర్ కో ఆపరేషన్ ప్రమోషన్ యాక్ట్ 2006'కు అమెరికా ప్రతినిధుల సభ ఆమోదం లభించింది.
**జూలై 27**

❖ క్రీ.శ. 1997 రాజకీయపార్టీలైనా ఇతర సంస్థలైనా సరే బందులకు పిలుపునివ్వడం, బంద్ నిర్వహించడం అసాంఘికం, రాజ్యాంగ విరుద్ధమనీ దాన్ని నేరంగా పరిగణిస్తామనీ కేరళ హైకోర్టు తీర్పునిచ్చింది.
**జూలై 28**

❖ క్రీ.శ. 1921లో అడాల్ఫ్ హిట్లర్ నాజీపార్టీ అధ్యక్షపగ్గాలు చేపట్టాడు.
❖ క్రీ.శ. 2005లో 'ఎరిస్' అనే (పదో) గ్రహాన్ని కనుగొన్నట్టు ఖగోళశాస్త్రజ్ఞులు ప్రకటించారు.
**జూలై 29**

❖ క్రీ.శ. 1948లో కలకత్తా రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ ప్రారంభం. భారతదేశంలో ఒక రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటైన తొలి రోడ్డు రవాణా సంస్థ అది.
❖ క్రీ.శ. 1948లో 'కలకత్తా స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్' స్థాపించబడింది. భారతదేశంలోనే ఇది మొట్టమొదటి ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్.
**జూలై 29**





## ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్ నూతన కార్యవర్గము


Rev. Pstr.A.Vijay Varadhi


Pster.Rev.Dr.K.David Victor


Rev.D.Prabhudas
President


Rev.M.P.Solomon Raj
Secretary


K.J.Bhujanga Rao
Treasurer


G. Herald William
Vice President


B.W.Simon
Joint Secretary


D.Kiran Kumar
Joint Treasurer


Smt.K.M.Rani Rajasekhar
Women's SUPDT


D.N.A.N.Kumar
Youth SUPDT.


Smt.G.White Rose
S.S.SUPDT


Ch.AnandaRao
Eva-Convenor


Ch.Hizikiya Raju
Auditor


M.N.Rao
Auditor


పి.డి. సుందర్రావు

### దుర్బోధకులెవరు?!

# 'మెల్కీసెదెకు'

**మెల్కీసెదెకు యేసుక్రీస్తు అని పి.డి. సుందర్రావంటే దేవుని దూతని బొంకూరి అంటున్నారు?!**


బొంకూరి జాన్

ఒకరు జయశాలినని చెప్పుకునే పి.డి. సుందర్రావు (విశాఖ).
మరొకరు ఆయన దగ్గర డాక్టరేటు తీసుకున్న డా. బొంకూరి జాన్ (హైద్రాబాద్).

## ఇంతకూ ఇద్దర్లో ఎవరిది బొంకు?! మరెవరిది నిజం?! లేక రెండూ బొంకులేనా?!

*పాఠకుల స్పందన బట్టి మిగతా వివరణ వ్రాయగలం.*

**టిప్స్ :** ❑వెన్న కరిగించేటప్పుడు అందులో కల్లుప్పు రెండు పలుకులు వేయండి... నెయ్యి పూసల్లా మృదువుగా వస్తుంది. కరివేపాకు వేస్తే సువాసన వస్తుంది. నాలుగు మెంతి గింజలు వేస్తే ఎక్కువకాలం తాజాగా ఉంటుంది.

❑పకోడీల పిండిలో పెరుగు కలిపితే మృదువుగా వస్తాయి.

❑ఎసిడిటితో బాధపడుతుంటే భోజనం చేసిన తరువాత ఒక గ్లాసు నీటిలో కొంచెం బెల్లం కలిపి తాగితే మంట తగ్గుతుంది.

❑తడిబట్టమీద టూత్‌పేస్టు వేసి గోడల మీద పడ్డ రంగు మరకలను తుడిస్తే పోతాయి.

❑చంటిపిల్లలకు మామూలు నీరు తాగితే జలుబు చేసే అవకాశం ఉంది. కాబట్టి ఎండు ఖర్జూరం పళ్ళను కొన్నిటిని నీళ్ళలో నానవేసి ఆ నీటిని పడితే దాహం తీరుతుంది.

❑పచ్చి కొబ్బరి చిప్పలు లోపల కొద్దిగా నిమ్మరసం రాస్తుంటే వారం రోజుల వరకు నిల్వ ఉంటాయి.

❑టమోటా వంటకాల్లో చిటికెడు పంచదార వేసి వండితే దాని అసలు రుచి బయట పడుతుంది.

**లోకోక్తి : తప్పుపట్టుకోవడం కన్నా ఆ తప్పుని సరిదిద్దుకునే అవకాశాన్ని ఇవ్వడమే మిన్న. మానవత్వానికి అసలైన కొలమానం క్షమాగుణమే.**

### తమదంటూ సొంత సంపాదన లేకుండా కేవలం ఇతరుల సొమ్ముల పైనే ఆధారపడి...

## అనాథలంటూ పిల్లల్ని, వృద్ధుల్ని చూపి అడుక్కొనేవారు 'వీరముష్టోళ్లు'!

**■ అనాథలంటూ పిల్లల్ని, వృద్ధుల్ని చూపి విదేశీ, స్వదేశీ దాతల్ని అడుక్కొనేవారు, అలా అడుక్కుని ఆ సొమ్ములతో పబ్బం గడుపుకునేవారు క్రైస్తవులు కారు.. కాలేరు.**

సొంతంగా ఆదాయం లేనోళ్లు 'అనాధ ఆశ్రమాలను' నడుపుట ఎందుకు? కేవలం వారు బ్రతికేందుకేనా?!

ఎల్లవేళలా ఇతరుల్ని 'అడుక్కొని' అనాథలంటూ పిల్లల్ని చేరదీసి పెంచమని బైబిల్లో దేవుడు వ్రాయించారా? దేవుడు అలా చెప్పలేదు. అలా చేసేవారు బైబిల్లోగల దేవుని ఉద్దేశం అర్థంగాని వారే. ఆశ్రమాల పేరట మోసాలు చేస్తూ.. వారు, వారి కుటుంబీకులు విలాసంగా బ్రతికేస్తుంటారు.

అనాథలంటూ చూపించే పిల్లల ఫోటోల్లో వారి పిల్లల ఫోటోలు ఉండవేం? వారికెట్టి ఆదాయం లేనప్పుడు.. పిల్లల పేరట దండుకొనే సొమ్ములు తింటున్నప్పుడు వారి ఫోటోలు, వారి పిల్లల ఫోటోలు వేసుకోవాలా వద్దా?! ఆలోచించాలి! అనాథలంటూ చిన్నపిలల్ల ఫోటోలు చూపి దండుకుంటూ తాము బ్రదుకుట ధౌర్భాగ్యంగాదా?! అలా బ్రతుకుటను బైబిలు ఒప్పదు. అటువంటి వారి విషయంలో జరజాగ్రత్త సుమా! అటువంటి వారిని, వారి క్రియల్ని చూచి అసహ్యించుకుంటూ వారిని చట్టానికి పట్టి అప్పగించండంటున్నారు వాక్యంలో పట్టున్నవారు. బైబిలును బట్టి మరింత వివరణ రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో తప్పక చదవండి. అనేకులతో పంచుకోండి.



*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 18-441/5, Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili, Old dairy farm (Po), Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Prema Samajam Lane, Dabagardens, Visakhapatnam - 20*